వృద్ధులకు, వికలాంగులకు జేకే ట్రస్ట్ ఫించన్లు

నవతెలంగాణ- మహబూబ్ నగర్ డెస్క్



నవాబుపేట మండల కేంద్రంలోని జేకే ట్రస్ట్ ఆధ్వర్యంలో వృద్ధులకు, వికలాంగులకు 7వ పింఛన్లను ట్రస్ట్ చైర్మన్ నర్సింహ చారి గురువారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దివ్యాంగులకు వృద్ధు లకు 100 వంద రూపాయల చొప్పున 168 మంది లబ్ధిదారులకు పింఛన్లు ఇవ్వడం జరిగి ందని తెలిపారు.అదేవిదంగా నవాబుపేట మండల కేంద్రానికి చెందిన మంతా శ్రీనివాసులు స్వర్గస్తులు అయినారు అని తెలిసి వారి కుటుంబాన్ని పరామర్శించి వారి కుమారుడు మంత అర్జున్ కు జేకే ట్రస్టు ద్వారా పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

నవతెలంగాణ- బాలానగర్



జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ఆదేశాల మేరకు బాలానగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు శంకర్ నాయక్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేఎస్ఆర్ రెడ్డి సమక్షంలో తెలంగాణ కాంగ్రెస్ గవర్నమెంట్ నుంచి కేతిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన తాళ్ల శంకరయ్య గౌడ్ పెంటయ్య గౌడ్‌కి గురువారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు.కార్యక్రమంలో కేతిరెడ్డి పల్లి గ్రామాధ్యక్షులు యాదగిరి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నర్సింహ రెడ్డి,యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు రాఘవేందర్, కృష్ణయ్య ,(పాల) జే శ్రీను జర్పుల జగన్, శ్రీనాథ్ నాయక్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

100 ఫోన్లను రికవరీ





నవతెలంగాణ మహబూబ్ నగర్

రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనానికి గురైన 100 మొబైల్ ఫోన్లను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేసినట్లు జిల్లా ఎస్పీ డి జానకి తెలిపారు. గురువారం బాధితులకు ఆ ఫోన్లు అందించారు. ఈ సందర్భంలో ఎస్పీ మాట్లాడుతూ, మొబైల్ ఫోన్లు చోరీకి గురైన పౌరులు సిఈఐఆర్ పోర్టల్ ద్వారా తమ ఫోన్లను ట్రాక్ చేసి తిరిగి పొందే అవకాశం ఉందని వివరించారు. చోరీ జరిగిన వెంటనే పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయడం ద్వారా దొంగతనమైన మొబైల్ ఫోన్‌లను సాంకేతిక పరిజ్ఞానంతో గుర్తించవచ్చని, ఇది ప్రభుత్వ ప్రవేశపెట్టిన ప్రగతిశీల టెక్నాలజీపై ఆధారపడిన ఒక గొప్ప సాధనమని చెప్పారు.సైబర్ క్రైమ్ విషయంలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఎస్పీ స్వయంగా సైబర్ మోసాలు, డిజిటల్ అరెస్ట్, మోసాలు, బ్యాంకింగ్ మోసాలు వంటి అంశాలపై వివరణ ఇచ్చారు. ప్రజలలో ఉన్న అవగాహన స్థాయిని అంచనా వేయడానికి ఎస్పీ గారు కొన్ని ప్రశ్నలు అడిగారు. ఈ ప్రశ్నలకు సరిగా సమాధానాలు ఇచ్చిన ఎలికిచర్ల గ్రామానికి చెందిన అడ్డకల శివుడు లి"బెస్ట్ సిటిజన్"లి గా ఎంపికై ఎస్పీ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన టూ టౌన్ పోలీస్ సిబ్బందిని అలాగే టెక్నికల్ ఇన్‌చార్జి రాఘవేందర్ ఆధ్వర్యంలో ద్వారా ఫోన్లను గుర్తించి రికవరీ చేయడంలో విశేష కృషి చేశారు. వారి సేవలకు గుర్తింపుగా జిల్లా ఎస్పీ వారిని క్యాష్ రివార్డుతో సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ రాములు, సాయుధ రిజర్వ్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, రమణా , శ్రీనివాసులు, టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇజాజ్‌ఉద్దీన్, లు కృష్ణయ్య , రవి, టూ టౌన్ విజయ భాస్కర్, రవి, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

నూతన హోటల్ ప్రారంభం

నవతెలంగాణ-బాలానగర్



బాలానగర్ మండల పరిధిలోని ఈదమ్మ గడ్డ తండా ఉడిత్యాల వెళ్లే దారివైపున రోడ్డు నందు మండల ప్రజా పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు ఆహ్వానం మేరకు నూతనంగా నిర్మించిన ఎల్ఎంఎస్ గ్రాండ్ నూతన హోటల్‌ను జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే మాజీ మంత్రి వర్యులు డాక్టర్ చర్లకోలా లక్ష్మారెడ్డి ,యువనేత శ్రీ చించోడ్ అభిమన్యు రెడ్డి రామావత్ వాల్యా నాయక ప్రారంభించారు. బాలానగర్ మండల మాజీ వైస్ ఎంపీపీ లింగ్యా నాయక్ వ్యాపార రంగంలో ఎంతో ఎత్తుకు ఎదగాలని కోరారు. కార్యక్రమం లో బాలానగర్ మండల బీఆర్ఎస్ ముఖ్య నాయకులు శ్రీనివాస రావు,వెంకట చారి,గోపాల్ రెడ్డి, చెన్నారెడ్డి,సుప్ప ప్రకాష్ బాలు నాయక్, గుడిసె బాలయ్య,తిరుపతి నాయక్,మంజు నాయక్,మల్లేష్,గణేష్ గౌడ్, మల్లేష్ యాదవ్,రమేష్ నాయక్,రాములు పాల్గొన్నారు.

ఉద్యోగ మేళలో 100 మంది ఎంపిక



నవతెలంగాణ మహబూబ్ నగర్

ఎన్టీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల(అటానమస్)లో టియస్‌కెసి సౌజన్యంతో సైంట్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో జాబ్ మేళలో 100 మంది ఎంపిక అయి నట్లు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి రాజేంద్రప్రసాద్ తెలిపారు. గురువారం కళాశాల ఆవరణంలో నిర్వహి ంచిన ఉద్యోగ మేళ లో భాగంగా 10 కంపెనీలు లెన్స్ కార్ట్ ,ట్రెండ్‌జుబిటి, గ్రావిటీ, అన్నపూర్ణ ఫైనాన్స్, ఫ్యూచర్ ప్రాపర్టీ, ఎంపవర్మెంట్, ధ్రువంత్, హెచ్ ఆర్ హెచ్ నెక్స్ తదితర కంపెనీలు అవసరమైన ఉద్యోగుల కోసం నిర్వహించిన మేలకు 300 మంది అభ్యర్థులు హాజరు హాజరైనట్లు తెలిపారు. అందులో.100 మంది అభ్యర్థులు ఎంపికైనరని వెల్లడించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వి. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఎంపిక అయినటువంటి విద్యార్థు లను అభినందిస్తూ ఇలాంటి అవకాశాలు మరిన్ని ఉపయోగించుకోవాలని తెలిపారు.అదేవిధంగా ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ఐక్యు ఏసి కోఆర్డినేటర్ డాక్టర్.శ్రీదేవి, టీఎస్ కేసి కోఆర్డినేటర్ డాక్టర్ హరిబాబు మరియు టి ఎస్ కే సి మెంటార్ పి.స్వరూప, అదేవిధంగా సైంట్ ఫౌండేషన్ టిఎంఐ ప్రాజెక్టు మేనేజర్ వికాస్ తదితరులు పాల్గొన్నారు.

మేనేజ్ మెంట్ లకు,కార్మికులకు శ్రమ శక్తి అవార్డులు

నవతెలంగాణ- మహబూబ్ నగర్

2025 మేలి డే ఉత్సవాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమల రంగంలో ప్రతిభ కనబరిచినందుకు ఉత్తమ మేనేజ్ మెంట్ అవార్డులను, శ్రామిక వర్గాల అభ్యున్నతి కోసం వారి ప్రశంసనీయమైన సేవకు గుర్తింపుగా కార్మిక సంఘాల నాయకులు, కార్మికులకు శ్రమ శక్తి అవార్డులను అంద చేయనున్నట్లు మహబూబ్ నగర్ ఉప కార్మిక కమిషనర్ చంద్ర శేఖర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. పరిశ్రమల మేనేజ్ మెంట్లు, ట్రేడ్ యూనియన్ నాయకులు మే డే అవార్డుల కోసం నామినేషన్లను ఉప కార్మిక కమిషనర్ కార్యాలయం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఈ నెల 15 సాయంత్రం 5 గంటల లోగా పంపించాలని ఆయన కోరారు. నామినేషన్ ఫారంలు డిపార్ట్మెంట్ వెబ్ సైట్ www.labour.t elangana.gov.in లో నుంచి డౌన్ లోడ్ చేసుకోవచ్చని, ఉప కమీషనర్,కార్మిక శాఖ కార్యాలయం,కలెక్టరేట్,మహబూబ్ నగర్ నుండి కూడా పొంద వచ్చని ఆయన తెలిపారు.

దాచక్ పల్లిలో ఎన్ఎస్ఎస్ వేసవి కాల శిబిరం

నవ తెలంగాణ- మహబూబ్ నగర్ /హన్వాడ

ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల అటానమస్ లోని ఎన్ఎస్ఎస్ 7 రోజుల వేసవికాలం శిబిరంలో భాగంగా నాలుగవ రోజు గురువారం ఉదయం ఎన్ఎస్ఎస్ వాలెంటరీలు గర్ల్ చైల్డ్ గురించి ర్యాలీని నిర్వహించినట్లు ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీవాణి తెలిపారు. పిరమిడ్ (ధ్యాన మందిరం) లో ఉన్న పరిసరాలను శుభ్రం చేసినట్లు ఆమె వెల్లడించింది. ఈ సందర్భంగా పాల మూరు యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ .ప్రవీణ **హన్వాడ మండలంలోని** దాచక్ పల్లిలోని ఎన్ఎస్ఎస్ వేసవికాలం శిబిరంను సందర్శించి. ఎన్ఎస్ఎస్ వాలంటరీలతో సమావేశమై సామాజిక సేవా కార్యక్రమాల గురించి పిల్లలకు వివరించారు. అదేవిధంగా ఆ గ్రామంలో ఉన్న చుట్టుపక్కల తండాల్లో ఉన్న సమస్యల గురించి వ్యాలెంటరీలని అడిగి సమాచారాన్ని తెలుసు కున్నారు. ఆ తాండాలలో గల సమస్యలను , ఓటు ప్రాముఖ్యతను గురించి, మంచినీటి సమస్యల గురించి , విద్యుత్ గురించి, ఒక సర్వేను నిర్వహించి రిపోర్టును తయారు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు , ఎన్.మార్కండేయ, డాక్టర్. ఈ. శ్రీనివాసులు ,ఎన్ఎస్ఎస్ వాలంటరీలు పాల్గొన్నారు.



విస్తరిస్తున్న పట్టణాలు

గ్రామాల నుంచి ఉపాధి కోసం ఉద్యోగ నిమిత్తం వచ్చిన వారు స్థానికంగా స్థిర నివాసం ఏర్పాటు చేసుకోవడంతో మున్సిపాల్టీలు శరవేగంగా విస్తరిస్తున్నాయి. పురపాలికల సమీపంలో కొత్తగా కాలనీలు పుట్టుకొస్తున్నాయి.పట్టణాలు పెరుగుతున్నాయి కాని అదే స్థాయిలో అభివృద్ధికి నోచుకోవడం లేదన్న విమర్శలు వస్తున్నాయి.మౌలిక వసతులలో ప్రధానంగా తాగునీరు, సీసీ రోడ్లు, రాత్రిపూట వీధి బల్బులను ఏర్పాటు చేయడం లేదు. గ్రామాలో ఉపాది లేక విస్తరిస్తున్న పట్టణంలో ఉపాధి నిమిత్తం పట్టణానికి వచ్చిన పేదలకు ఉండటానికి అద్దె ఇండ్లలో అద్దె చెల్లించకల్గినంత ఆదాయం రాక, పెరుగు తున్న నిత్యవసర వస్తువుల ధరలు పేదలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఏళ్ల తరబడి ఇక్కడే స్థిరనివాసం అనుకొని ఓటరు లిస్టు, ఆధారకార్డులు ఇక్కడే ఏర్పాటు చేసుకున్నారు. ఇక్కడ సొంత ఇళ్లు నిర్మాణం చేస్తే.. పై సమస్యలు పరిష్కారం అవుతాయని గంపెడు ఆశతో పేదలు ఉన్నారు. ప్రతి పార్టీ ఎన్నికల సందర్బంగా భ్రమల్లో ముంచి ఆతార్వత గాలికి వదలిపెడుతున్నారని పలు పార్టీలు ప్రజా సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

చుట్టుముట్టుతున్న సమస్యలు

- తిరోగమణంలో మున్సిపాల్టీలు, పెద్ద గ్రామపంచాయితీలు
- తాగునీటికి రోడ్డు సదుపాయాలకు నోచుకోని పట్టణాలు
- కాలనీలు ఏర్పాటు చేసి మౌలిక సదుపాయలను మరుస్తున్న పాలకులు
- ఇటీవల సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో చేసిన సర్వేలో అనేక అంశాలు



పట్టణాలు ఇటీవల కాలంలో శరవేగంగా అభివృద్ధి అవుతున్నాయని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. మధ్య తరగతి వర్గాలకు చెందిన ఉద్యోగస్తులు, గ్రామాలలో ఆర్థికంగా స్థోమత కల్గిన ఉన్నత వర్గాలవారు పిల్లల చదువు, చిన్న చిన్న వ్యాపారాల కోసం పట్టణాలకు చేరకుంటున్నారు. గ్రామాలలో వ్యవసాయం దాని అనుబంధ రంగాలు కుదేలు కావడంతో ఉపాధి అవకాశాలు వెతుక్కుంటూ...పట్టణాలకు వలస వస్తున్నారు. వీరు పట్టణాలలో పార్కులు, విశాలమైన రోడ్లు, మంచి నీరు నిరంతరం అంతరాయం లేని విద్యుత్ కావాలని కోరుకుంటారు.

ఉమ్మడి జిల్లాలో 19 మున్సిపాల్టీలు ఉన్నాయి. మహబూబ్‌నగర్, జడ్చర్ల, భూత్పూర్, వనపర్తి, కొత్తకోట, పెబ్బేరు, ఆత్మకూరు, అమరచింత, గద్వాల, అయిజ, అలంపూర్, వడ్డెపల్లి, నారాయణపేట, కోస్గీ, మక్తల్, నాగర్‌కర్నూల్, కల్వకుర్తి, అచ్చంపేట, కొల్లాపూర్ మున్సిపాల్టీలున్నాయి. ఇందులో మహబూ బ్‌నగర్ మున్సిపపాల్టీ పెద్ద మున్సిపాల్టీ. ఇక్కడే అనేక సమస్యలు ఉన్నాయి. దీనిని ఇటీవలి కాలంలో ముడాగా మార్చారు. ఇటు జడ్చర్ల, ఇటు భూత్పూరు, మన్నెంకొండ వైపు పట్టణ విస్తరణ జరుగుతోంది.ముఖ్యంగా దివిటిపల్లి గ్రామానికి సమీపాన రెండు పడకల గదులతో మరో గ్రామాన్ని ని ర్మా ణ ం



చేశారు.అక్కడ 1024 ఇండ్లు ఉన్నాయి. 6 వందల కుటుంబాలు నివసిస్తున్నారు. జిల్లా కేంద్రంలో ఉన్న కాలనీకే రోడ్డు సౌకర్యం లేదు. ఇప్పటికీ ఆ ఊరును ప్రభుత్వ గజెట్‌లో లేదంటే అభివృద్ధి ఏ స్థాయిలో ఉందో తెలుస్తోంది. రైల్వే అండర్ బ్రిడ్జీ నుంచి డబల్‌బెడ్‌రూముల వరకు రోడ్డు సౌకర్యం లేదు. సీసీ రోడ్లతో పాటు వీధి, బ్రిడ్జీ కింద వీధి లైట్లు వేయాలి.జీ 33- 38 జె 21, 22, బి 16-363 ఇంటిదగ్గర లెట్రిన్ సంపు నిండి కంపు వాసన వెదజల్లుతోంది. హెచ్ 31,32, ఎ31 మెడికల్ కళాశాల వెళ్లే రోడ్డుకు వీధి లైట్లు వేయాల్సి ఉంది. ఇక వీరన్నపేట పాత పాలమూరు, 42 వార్డులు సమస్యల్లో సతమవుతున్నాయి.నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని బీసీ కాలనీ చూస్తే జిల్లా కేంద్రం దుస్థితి మనకు కనిపిస్తోంది. బీసీ కాలనీకి గత రెండేళ్లగా నీటి సౌకర్యం లేదు. నీటి కోసం కిలోమీటరు దూరం పోయి నీటిని తెచ్చు కుంటున్నారు. గద్వాల, నారాయణపేట జిల్లా కేంద్రంలోనూ.. ఇవే సమస్యలు నెలకొన్నాయి. మున్సిపాల్టీల ప్రజలు తిరుగుబాటు చేయక ముందే సమస్యలు పరిష్కారం చేయాలని ప్రజా సంఘాలు కోరుతున్నారు.

కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయకపోతే ఉద్యమిస్తాం



పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పట్టణ ప్రజల సమస్యలను పరిష్కారం చేయడం లేదు. అనేక పనుల రీత్యా పట్టణాలకు వచ్చే వారి సంఖ్య ప్రతి ఏటా పెరుగుతోంది. వచ్చిన వారు ఇక్కడే పిల్లల చదువుల కోసం ఉపాధి కోసం కూలీ పనుల కోసం ఇంట్లో పనిచేయడానికి వచ్చి ఇక్కడే ఉంటున్నారు. వీరు ఇంటి అద్దె చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నారు. పట్టణ ప్రజల సమస్యల పరిష్కారం చేయకపోతే ఉద్యమించక తప్పదు.

ఏ. రాములు,
సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి, మహబూబ్‌నగర్

ఇల్లు ఇచ్చారు ..సమస్యలు మరిచారు

నాకు రెండేళ్ల క్రితం ఇల్లు ఇచ్చారు.కాని ఇంటికి వెళ్లాలంటే రోడ్డు వేయలేదు. నీటి సౌకర్యం కల్పించలేదు. ముఖ్యంగా వీధి లైట్లు వేయకుండానే స్థంబాలు వేసి లైట్లను అమర్చలేదు. ఇక్కడ పిల్లల చదువుకోసం అంగన్‌వాడీ బడితో పాటు ప్రభుత్వ పాఠశాల, ఆశా వర్కర్‌ను ఏర్పాటు చేయాలి.

నరెందర్, నిర్మాణ రంగ కూలీ , దివిటిపల్లి,మహబూబ్‌నగర్

మదర్స్ మిల్క్ బ్యాంకు ప్రారంభోత్సవం

తల్లి పాలు శ్రేష్టమైనవి : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

నవ తెలంగాణ- మహబూబ్‌నగర్



తల్లి పాలు శ్రేష్ఠమైనవి అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం సుషీనా హెల్త్ ఫౌండేషన ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ జిల్లా జనరల్ ఆసుపత్రి లో ల్యాక్టేషన్ నిర్వాహణ కేంద్రం , మదర్స్ మిల్క్ బ్యాంకు ప్రారంభోత్సవ కార్యక్రమానికి మహబూబ్ నగర్ ఎంపి డికె అరుణ తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ల్యాక్టేషన్ నిర్వాహణ కేంద్రం మదర్స్ మిల్క్ బ్యాంకు ను ప్రారంభించి మాట్లాడుతూ, పుట్టిన పిల్లలకు తల్లి పాలు చాలా ముఖ్యం అని, బెస్ట్ ఫీడింగ్ లేకపోవడం వలన చిన్నారులు రోగనిరోధక శక్తిని కోల్పోతున్నారని భవిష్యత్తు లో ఆరోగ్య సమస్యలు కూడా చాలా వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు , బరువు తక్కువగా పుట్టిన పిల్లలకు, నెలలు నిండకుండానే పుట్టిన పిల్లలకు ఈ మదర్స్ మిల్క్ బ్యాంకు ఓక వరమని చెప్పారు. మంచి అధునాతన సాంకేతిక పరిజ్ఞానం తో మహబూబ్ నగర్ తల్లులకు , మా మహబూబ్ నగర్ చిన్నారులకు ఈ అవకాశం కల్పించడం సంతోషంగా ఉందన్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా లోని మిగతా జనరల్ ఆస్పత్రులలో కూడా ఈ కార్యక్రమం చేపట్టాలని సుషీన హెల్త్ ఫౌండేషన్ సభ్యులకు ఆయన సూచిం చారు. కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సంపత్ కుమార్ సింగ్, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘవేంధర్, డాక్టర్ సామ్యూల్, పెగ విశ్వేశ్వరయ్య పెగ ధరణి కోట, రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ లయన్ నటరాజ్ లు పాల్గొన్నారు.

పెంచిన వంట గ్యాస్ ధరలను

ఉపసంహరించుకోవాలి

- పేదలపై భారాలు మోపిన మోడీ గద్దె దిగాలి
- సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిరసన



నవతెలంగాణ- మహబూబ్ నగర్

కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను ఉపసంహరించుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సభ్యుడు కిల్లె గోపాల్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు వి.పద్మ ,సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి బి చంద్రకాంత్ అన్నారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో గురువారం అంబేద్కర్ సెంటర్లో ఖాళీ సిలిండర్ల ఉంచి, మహిళలు కట్టెల పొయ్యిని వెలిగించి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తుల ప్రయోజనాలు కాపాడుతూ వారికి అనుకూలమైన విధానాలు అమలు చేస్తోందన్నారు. పేదలపై భారాలు మోపుతోందని విమర్శించారు. అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధర తగ్గినప్పటికీ భారతదేశంలో మాత్రం బీజేపీ ప్రభుత్వం గ్యాస్ పెట్రోలు, డీజిలు, ధరలు పెంచుతూ ప్రజల నడ్డి విరుస్తుందన్నారు. నరేంద్ర మోడీ విధానాల వల్ల రోజు, రోజుకు నిరుద్యోగం, పేదరికం అసమానతలు తీవ్రమవుతున్నాయన్నారు. ఉపాధి అవకాశాలు దెబ్బతినడంతో ప్రజల కొనుగోలు శక్తి పడిపోయిందని మరోపక్క నిత్యవసర వస్తువుల ధరలు పెంచుతూ ప్రజలపై భారాలు మోపుతున్నారని విమర్శించారు. ఎన్నికల ముందు ధరలు తగ్గిస్తామని అధికారంలోకి వచ్చాక వంట గ్యాస్, డీజిల్ ,పెట్రోల్ ధరలు పెంచుతూ ప్రజలపై భారాలు మోపుతున్న బిజెపిని గద్దె దించటానికి ప్రజలందరూ ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు నాయకులు జి రాజ్ కుమార్ ,నాయకురాలు సుమిత్ర ,అంజమ్మ ,నాగలక్ష్మి, సుశీల, కమరలీ, భరత్ వి. హనుమంతు, శివయ్య పాల్గొన్నారు.

బస్టాండ్ లో పార్కు చేసిన బైక్ లపై చాలన్లు ఆర్టీసీ పనే

- వినియోగదారుల హక్కుల కమిషన్ రాష్ట్ర చైర్మెన్ బాల్ రాజ్

నవ తెలంగాణ -మహబూబ్‌నగర్



మహబూబ్ నగర్ ఆర్టీసీ బస్ స్టాండ్ లో పార్కు చేసిన బైక్ లను ఫోటోలు తీసి పోలీస్ శాఖ కు పంపి చలాన్ల ను విధిస్తున్నది ఆర్టీసీ యాజమాన్యం పనేనని జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ రాష్ట్ర చైర్మెన్ బూనెడ్ బాల్ రాజ్, ఉమ్మడి జిల్లా చైర్మెన్ మడుగు శివశంకర్, జిల్లా చైర్మెన్ మాడమోని చందులు అన్నారు. గురువారం స్థానిక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో సీఐ భగవంత్ రెడ్డితో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. తమ వారిని బస్సు ఎక్కించడానికి ద్విచక్ర వాహనంపై బస్ స్టాండ్ కు వస్తే, ఆర్టీసీ సిబ్బంది ఫోటోలు తీసి పోలీస్ శాఖకు పంపి చలాన్లను పంపుతున్నారని తెలిపారు.ఇది తాము చేసిన పని కాదని ట్రాఫిక్ సీఐ భగవంత్ రెడ్డి తెలిపారు.నిబంధనల ప్రకారం ఆర్టీసీ ప్రయాణికులకు తాత్కాలికంగా ఫ్రీ పార్కింగ్ స్థలం ఏర్పాటు చేయాల్సిన బాధ్యత ఆర్టీసీ యాజమాన్యం కు ఉందని వారు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని అందిస్తుంటే, జిల్లా ఆర్టీసీ యాజమాన్యం మాత్రం బస్ స్టాండ్ కు వచ్చే వాహనాలను ఫోటోలు తీసి చలాన్లతో బాదుతున్నారని వారు విమర్శించారు. అలాగే ఆరాంఘర్ వరకే బస్సులు నడుపుతూ, అక్కడి నుండి 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఎంజిబీఎస్ వరకు టికెట్ ఇస్తూ ప్రయాణికుల జేబులకు చిల్లులు కొడుతున్నారని వారు ఆరోపించారు. ఆరాంఘర్ దగ్గర స్టేజ్ ఫేర్ ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. అన్ని సమస్యలపై తాము జిల్లా వినియోగదారుల కోర్టులో ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సభ్యుడు భాస్కర్ పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యలపై నిరంతర పోరాటాల సారధి ఎస్ఎఫ్ఐ



నవతెలంగాణ- మహబూబ్‌నగర్

విద్యార్థుల సమస్యలపై నిరంతర పోరాటాల సారధి ఎస్ఎఫ్ఐ అని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు భరత్ అన్నారు. అడ్డాకల మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్ఎఫ్ఐ అడ్డాకల్ మండల మహాసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరై భరత్ మాట్లాడుతూ.. దేశంలో ఎస్ఎఫ్ఐ శాస్త్రీయ పరమైన విద్య కోసం నిరంతరం పోరాడుతుందన్నారు. విద్యార్థుల సమస్యలతో పాటుగా సామాజిక న్యాయం కోసం కూడా పోరాటం చేస్తుందన్నారు. బాలానగర్‌లో జరగబోయే జిల్లా మహాసభలకు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.అనంతరం నూతన మండల కమిటీ వేశారు.మండల అధ్యక్షులుగా మునుగల నరేష్, కార్యదర్శిగా ప్రశాంత్, ఉపాధ్యక్షులుగా ప్రేమ్ కుమార్, సహాయ కార్యదర్శులుగా . రాజు, కిరణ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అనంతరం ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్లను రిలీజ్ చేశారు. కార్యక్రమంలో రాకేష్, సందీప్, అబ్రహం, రాజు, జైవంత్, చరణ్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు

ఊర పందులతో పంటలు నాశనం

- ఆందోళన వ్యక్తం చేస్తున్న రైతులు

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్





నవాబు పేట మండల పరిధిలోని కొల్లూరు గ్రామ సమీపంలోగల పంట పొలాల్లో రైతులు సాగుచేసిన పంటలను ఊర పందులు సర్వ నాశనం చేస్తున్నాయని గ్రామ రైతులు ఆరోపించారు.వాటికి సరైన ఆహారం లభించకపోవడంతో అవి పంట పొలాలలో చొరబడి పంటలను అతలాకుతలం చేస్తున్నాయి. ఆరు గాలం శ్రమించి పండించిన పంట చేతికొచ్చే సమ యంలో పందులు ఆ పంటను నాశనం చేస్తుం డడంతో రైతులు లబోదిబోమంటున్నారు. తమ పంట పొలాలలో చొరబడి పందులు స్వైరవిహారం చేస్తూ పంటలను నాశనం చేస్తున్న విషయమై అధికారులకు రైతులు ఫిర్యాదు చేసిన వారి గోడు ఎవరూ పట్టించు కోవడం లేదు. రైతుల వినతి మేరకు అధికారులు ఊర పందుల పెంపకం దారులకు నోటీసులు జారీ చేసినా వారు వాటి కట్టడికి ఎలాంటి చర్యలు తీసుకోక పోవడంతో పాటు, అధికారులు జారీ చేసిన నోటీసులకు కూడా పెద్దగా స్పందించకపోవడంతో రైతులు తమ పంటలను ఎలా కాపాడుకోవాలో తెలియక దిక్కు తోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే ఊర పందుల నివారణకు చర్యలు తీసుకుని వాటి భారీ నుండి తమ పంటలను రక్షించాలని రైతులు కోరు తున్నారు.

వ్యక్తిపై కేసు నమోదు

నవతెలంగాణ - మిడ్జిల్

మండలంలోని దోనూర్ గ్రామానికి చెందిన వరప్రసాద్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శివ నాగేశ్వర్ నాయుడ తెలిపారు. కూతు రు ఫోటో ఫోన్లో డీపీగా పెట్టు కున్నందుకు తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

డీజేలు పెట్టవద్దు: ఎస్ఐ

నవతెలంగాణ-హన్వాడ

గ్రామాలలో ప్రజలు ఉండే ప్రదేశాలలో డీజే లు పెట్టవద్దు అని ఎస్ఐ వెంకటేష్ తెలిపారు. డీజే ల వల్ల ప్రమాదాలు సంభావి స్తాయన్నారు. ఒక వేళ ఎవరైనా పెడితే చెర్యలు తీసుకుంటామని అన్నారు.

తాండాల అభివృద్ధే కేంద్ర ప్రభుత్వం లక్ష్యం :ఎంపీ డీకే

నవ తెలంగాణ -మిడ్జిల్



తండాల అభివృద్ధే కేంద్ర ప్రభుత్వం లక్ష్యమని పాల మూరు ఎంపీ డికె అరుణ అన్నారు. గురు వారం మండ లంలోని మర్లబాయ్ తండాలో మండల అధ్యక్షులు నరేష్ నాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. దేశం కోసం, ధర్మం కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోడి ఎంతో కృషి చేస్తున్నారని ఆమె చెప్పారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,రాజేశ్వర్, వెంక టేశ్వర్‌రెడ్డి , జనార్ధన్ రెడ్డి, వెంకటయ్య,బుచ్చయ్య, నరేందర్, అరవింద్, జగదీష్, భాస్కర్ పాల్గొన్నారు.

ఘనంగా మహావీర్ జయంతి



నవ తెలంగాణ- వనపర్తి

వనపర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో మహావీర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ నాయకుడు లక్కాకుల సతీష్, వనపర్తి పట్టణ అధ్యక్షుడు చీర్ల విజయ్‌చందర్, మాజీ కౌన్సిలర్ బి.వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు మహావీర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహావీరుడి అహింసా విధానాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ, సోషల్ మీడియా, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ, ఐఎన్ టీయూసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



నవతెలంగాణ- పెబ్బేరు

పెబ్బేరు మండలం కంచిరావుపల్లి గ్రామంలో రాందేవ్ రెడ్డి బస్‌స్టాప్ వద్ద ఆదర్శ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గురువారం ఎస్సై యుగంధర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో ప్రజల దాహార్తి తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఏపీవో రోజా, సెక్రెటరీ మల్లయ్య, ఆలయ ధర్మకర్త పుల్లారు వెంకటేశ్వర్‌రెడ్డి, గ్రామ పెద్దలు, యువకులు, ఆదర్శ వాకార్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

12 ఏండ్ల నుంచే విమల రణదివే పోరాటం

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు



విమల రణదివే చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న సీఐటీయూ నాయకులు

నవతెలంగాణ- వనపర్తి

12 ఏళ్ల వయస్సు నుంచే జాతీయ ఉద్యమంలో విమల రణదివే ఎన్నో పోరాటాలు చేశారని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు అన్నారు. వనపర్తి పట్టణం గాంధీ నగర్ మహిళా కమ్యూనిటీ హాల్‌లో సీఐటీయూ వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం విమల రణదీవే జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు కే.సునీత, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యురాలు జి.జ్యోతి ,సీఐటియు జిల్లా కార్యదర్శి పుట్టా అంజనేయులు విమల రణదివే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పుట్ట ఆంజనేయులు మాట్లాడుతూ విమల రణధివే చిన్ననాటి నుండే జాతీయోద్యమంలో పనిచేశారని, 12 సంవత్సరాల వయసులో కాంగ్రెస్ సేవాదళ్ వాలంటీర్‌గా చేరి సహాయ నిరాకరణ, విదేశీ వస్తు బహిష్కరణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారన్నారు. విదేశీ వస్తు బహిష్కరణలో భాగంగా నిర్వహించిన పికెటింగ్‌లో అరెస్టైన ఆమెకు ఆరు నెలలు కఠిన కారాగార శిక్ష విధించినా బెదరు లేదన్నారు. 15 సంవత్సరాల వయసులో స్వాతంత్ర ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న ఆమె కారల్ మార్క్స్, ఎంగిల్స్ ,లెనిన్, స్టాలిన్ల జీవితాల గురించి అధ్యయనం చేసి కమ్యూనిస్టుగా మారారని వివరించారు. వీటి రణధీవే, విమల రణదీవే వివాహ అనంతరం టెక్స్టైల్ కార్మికుల సమస్యలపై, ఫ్యాక్టరీ కార్మికుల సమస్యల పైన అనేక ఉద్యమాలు చేశారన్నారు. అఖిలభారత అంగన్వాడీ ఫెడరేషన్ అఖిలభారత అధ్యక్షురాలిగా ,అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆల్ ఇండియా ఉపాధ్యక్షురాలిగా పని చేశారని కొనియాడారు.1979లో శ్రామిక మహిళల మహాసభ జరిపి శ్రామిక మహిళలను ఐక్యం చేస్తూ వారి ప్రత్యేక సమస్యల పైన కూడా ఉద్యమించారని అన్నారు. విమల రణధివే శ్రామిక మహిళ సమస్యల పైన అనేక ఉద్యమాలు నిర్మించారని ,కార్మిక వర్గ రాజస్థాపన కోసం, సోషలిజం లక్ష్యంగా ఆమె పని చేశారని అన్నారు. కార్మిక వర్గం శ్రామిక మహిళలను ఐక్యం చేయడం, కార్మిక వర్గ రాజ్య స్థాపన కోసం కృషి చేయడమే ఆమెకిచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు నందిమల్ల రాములు, నాయకులు శారద , భాగ్య, కమల, నారాయణమ్మ , జి.లక్ష్మి, చిట్టెమ్మ, ఆశాలత, సునీత తదితరులు పాల్గొన్నారు.

గుత్తేదారుల కోసమే నల్లగొండకు నీళ్ల తరలింపు

- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



నవతెలంగాణ- వనపర్తి

గుత్తేదారుల కోసం కాంగ్రెస్ నాయకులు రూ.1,800 కోట్లతో ఏదుల రిజర్వాయర్ నుండి నల్లగొండకు నీళ్ల తరలింపు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ఏదుల మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన బీఆర్ఎస్ రజతోత్సవ సన్నాహక సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఉమ్మడి జిల్లాకు తలమానికంగా ఏదుల రిజర్వాయర్ కేసీఆర్ ఆశీర్వాదంతో పూర్తి చేశామన్నారు. కల్వకుర్తి, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుల అనుసంధానంతో కరువు పారద్రోలవచ్చని రూ.600 కోట్లు ఈ ప్రభుత్వం ఖర్చు చేసివుంటే ప్రాజెక్ట్ పూర్తి అయ్యేదన్నారు. కమీషన్ల కోసం ఏదుల రిజర్వాయర్ నుండి రైతుల భూములకు నష్టం కలిగిస్తూ ప్రజాధనం దుర్వినియోగం చేస్తూ 1800 కోట్లతో గొల్లపల్లి రిజర్వాయర్ ప్రతిపాదనలు రూపొందించడం దుర్మార్గమైన చర్య అన్నారు. ప్రజలు తిరగబడి ఈ ప్రతిపాదనకు అడ్డంపడాలని పిలుపునిచ్చారు. ఏదుల మండలాన్ని తెచ్చింది తానైతే కాంగ్రెస్ నాయకులు తాము మండలం తెచ్చామని చెప్పడం సిగ్గుచేటన్నారు. మంచిచేసే కె.సి.ఆర్ గారిని మరచి మాయమాటలు చెప్పే రేవంతును నమ్మి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక సంస్థలలో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి అభివృద్ధికి బాటలు వేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రస్థానం భావితరాలకు స్ఫూర్తి కలిగించాలని బీఆర్ఎస్ రజతోత్సవ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున ప్రజలు తమ ఇంటి పండుగగా బావించి భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశములో నాగం తిరుపతి రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, దొడ్డ రాములు, మాజీ సర్పంచులు ఇందిర, లాసింగ్, నరసింహ రెడ్డి, రమేష్ నాయకులు శివ,లక్ష్మణ్, శంకర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, హుసేన్, బుచ్చి రెడ్డి, సుల్తాన్, హనుమంతు యాదవ్,ఉషన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల14 వరకు గడువు

నవతెలంగాణ-వీపనగండ్ల

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం కోసం దరఖాస్తు చేసుకోడానికి ఈ నెల 14 వరకు గడువు ఉందని చిన్నంబావి మండల ఎంపీడీవో రమణారావు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువతీ యువకులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న పత్రాలను ఎంపీడీవో కార్యాలయంలో గాని, ఆయా గ్రామపంచాయతీలో గ్రామపంచాయతీ కార్యదర్శులకు అందజేయాలని పేర్కొన్నారు.

సన్న బియ్యం పంపిణీ



నవతెలంగాణ -వీపనగండ్ల

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పంపి ణీ కార్యక్రమాన్ని మండల పరిధిలోని కల్వరాల గ్రామంలోని 3వ రేషన్ షాపులో గురువారం నాగర్‌కర్నూల్ జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ, సింగిల్ విండో డైరెక్టర్ జుర్రు నరసింహ, మాజీ సర్పంచ్ హుస్సే న్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వెంకట రాజయ్య గ్రామ నాయకులు చింత దయాకర్ రేషన్ డీలర్ నాగమణి యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలపై భారం వేయొద్దు

- ఐద్వా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సాయిలీల, లక్ష్మీ
- గ్యాస్ ధరల పెంపును నిరసిస్తూ ధర్నా



వనపర్తి అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా నిర్వహిస్తున్న ఐద్వా నాయకులు

నవతెలంగాణ-వనపర్తి

ప్రభుత్వాలను నమ్ముకున్న ప్రజలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భారం వేయొద్దని ఐద్వా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గద్వాల సాయిలీల, ఏ.లక్ష్మీ డిమాండ్ చేశారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో గ్యాస్ ధరల పెంపును నిరసిస్తూ వనపర్తి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో గురువారం ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు ప్రతీ కుటుంబం రోజువారీ వంట అవసరాలకు గ్యాస్‌పై ఆధారపడుతోందన్నారు. ఇటువంటి సమయంలో ప్రభుత్వం గ్యాస్ ధరలను పెంచడం పేద, మధ్య తరగతి ప్రజలపై తీవ్ర భారం పడుతోందన్నారు.

వెంటనే ప్రభుత్వం గ్యాస్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ విధానాలు సామాన్య ప్రజలపై భారాన్ని పెడుతున్నాయన్నారు. మహిళల జీవితాలను మరింత కఠినతరం చేస్తున్నాయన్నారు. ధరల పెరుగుదలపై నిరసనగా ప్రజలంతా ఐక్యంగా నిలవాలని పిలుపు నిచ్చారు. పెంచిన ధరలు తగ్గించకుంటే ఐద్వా ఆధ్వర్యంలో ప్రజల్లో చైతన్యం కలిగించి ఆందోళనలు ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐద్వా కోశాధికారి కవిత, శ్యామల, సుగుణమ్మ, కమల, సుశీల, పార్వతి, బాలకిస్టమ్మ, రేణుక తదితరులు పాల్గొన్నారు.



నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న మేకల ఆంజనేయులు

పెంచిన గ్యాస్ ధర తగ్గించాలి

- వ్య.కా.స.జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల ఆంజనేయులు

వీపనగండ్ల: కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల ఆంజనేయులు డిమాండ్ చేశారు. గురువారం ఆయన చిన్నంబాయి మండలం అయ్యవారిపల్లి గ్రామంలో ఉపాధి పనులు చేస్తున్న కూలీలతో కలిసి పెంచిన గ్యాస్ ధర ధరలు తగ్గించాలంటూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ ధర రూ.50 పెంచి కూలీలు, కార్మికులు, రైతులపై అదనపు భారం మోపిందన్నారు. మళ్లీ కట్టెల పొయ్యి దిక్కు అనే విధంగా మోడీ ప్రభుత్వం సిలిండర్ ధరలు పెంచిందన్నారు. ఇప్పటికే పెరిగిన నిత్యవసర ధరల మూలంగా పేదలు కుటుంబాలు పోషించలేక ఇబ్బందులు పడుతుంటే పెట్రోల్, డీజిల్ , గ్యాస్ ధరలు పెంచి ప్రజలపై మరింత భారం మోపిందన్నారు. అదేవిధంగా వీపనగండ్ల ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు రవాణా చార్జి పేరుతో అదనంగా రూ.100 పైగా వసూలు చేస్తున్నారన్నారు. సిలిండర్‌కు రూ. 1000కిపైగా వసూలు చేస్తున్నారన్నారు. తక్షణమే పెంచిన సిలిండర్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. అదనంగా డబ్బు వసూలు చేసే ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో డెలివరీ చేస్తున్న సిలిండర్ లబ్ధిదారులకు రసీదులు సిలిండర్ తో పాటు ఇవ్వాలని డిమాండ్ చేశారు లేనియెడల వీపనగండ్ల ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ ముందు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వినియోగదారులతో ధర్నా చేపడతామని హెచ్చరించారు.

అమరచింతలో..

ఆత్మకూరు: వంట గ్యాస్ ధరలను తగ్గించాలంటూ సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ ఆధ్వర్యంలో అమరచింత మండల కేంద్రంలో రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా పార్టీ డివిజన్ నాయకులు సి.రాజు, మండల కార్యదర్శి రాజన్న మాట్లాడుతూ ఇతర దేశాల్లో పెట్రోల్, డీజిల్ వంట గ్యాస్ ధరలు తగ్గిస్తున్నా మన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోటీ పడుతూ ధరలు పెంచుతున్నాయన్నారు. పెంచిన వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు వెంటనే తగ్గించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు సామెలు, కురుమన్న, ప్రేమరత్నం, భక్త రాజు, విజయ్, జిలాని, బీమన్న, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

తప్పనిసరిగా రసీదు ఇవ్వాలి

- కలెక్టర్ ఆదర్శ్ సురభి



బియ్యం స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్

నవతెలంగాణ-వనపర్తి

రేషన్ దుకాణాల్లో తప్పనిసరిగా బియ్యం నిల్వ రిజిస్టర్ నిర్వహించడమే కాకుండా, లబ్ధిదారులు సన్న బియ్యం తీసుకున్న తర్వాత వారికి తప్పనిసరిగా రసీదు ఇవ్వాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం ఆయన వనపర్తి జిల్లా కేంద్రంలోని బందార్ నగర్‌లోని 19వ నెంబర్ రేషన్ దుకాణాన్ని ఆకస్మికంగా సందర్శించారు. రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీపై డీలర్ తో ఆరా తీశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రేషన్ దుకాణాల్లో తప్పనిసరిగా బియ్యం నిల్వకు సంబంధించి రిజిస్టర్ నిర్వహించడమే కాకుండా, రేషన్ కార్డుదారులు సన్న బియ్యం తీసుకున్న తర్వాత వారికి తప్పనిసరిగా రసీదు ఇవ్వాలని సూచించారు. పేదలకు నాణ్యమైన సన్న బియ్యం అందించాలనే ఉద్దేశంతోనే, ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిందని, కాబట్టి పకడ్బందీగా పేదలకు సన్న బియ్యం ఇవ్వాలని చెప్పారు. ప్రజలు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత సన్న బియ్యంను ప్రజలు సద్వినియోగం చేసుకో వాలని సూచించారు. ఇకనుంచి ప్రతి నెల తెల్ల రేషన్ కార్డుదారులందరికీ సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పారు.

పనులు వేగవంతం చేయాలి

నల్ల చెరువు ట్యాంకుబండ్ సుందరీకరణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. చెరువు కట్టపై ఏర్పాటు చేయనున్న వాకింగ్ ట్రాక్‌పై మొక్కలు రెండు మూడు రోజుల్లో నాటాలని సూచించారు. అదేవిధంగా కొత్తగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ దగ్గర సీసీ కెమెరాలు అమర్చాలని మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. ఓపెన్ జిమ్ మీదుగా వెళ్లిన విద్యుత్ లైన్‌ను పక్కకు అమర్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పిల్లలకి ఇబ్బంది లేకుండా చుట్టూ ఫెన్సింగ్‌తో పాటు, విద్యుత్ స్తంభాలకు లైట్లు ఏర్పాటు చేయాలని సూచించారు.

వసతి గృహాల సందర్శన

జిల్లా కేంద్రంలోని పీర్లగుట్టలో ఉన్న షెడ్యూల్డ్ కులాల బాలికల వసతి గృహాలను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా పోస్ట్ మెట్రిక్ వసతి గృహంలో ఉన్న సమస్యలను తెలుసుకున్నారు. అక్కడే ఉన్న ప్రిమెట్రిక్ హాస్టల్ ను కూడా సందర్శించి భవనంలో విద్యార్థుల వసతి సామర్థ్యంపై ఆరా తీశారు. అదే ప్రాంగణంలో నూతన భవన నిర్మాణానికి సంబంధించి పూర్తి వివరాలతో నివేదిక ఇవ్వాలని పంచాయతీ రాజ్ డిఈకి సూచించారు. అనంతరం కేటీఆర్ నగర్ లో ఉన్న ఎస్సీ బాలుర వసతి గృహాన్ని సందర్శించి మరమ్మతులు చేయడానికి అవకాశం ఉందా అనే విషయంపై నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అదేవిధంగా, బసవన్న గడ్డలో ఉన్న బీసీ బాలికల వసతి గృహాన్ని కలెక్టర్ పరిశీలించారు. అక్కడ విద్యార్థులకు వసతి విషయంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని విద్యార్థులతో మాట్లాడి తెలుసుకున్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారి కాశీ విశ్వనాథ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మల్లికార్జున్, తహసిల్దార్ రమేష్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం

- సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జబ్బార్



సమావేశంలో మాట్లాడుతున్న ఎండీ.జబ్బార్

నవతెలంగాణ-పాన్‌గల్

ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ.జబ్బార్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం సీపీఎం మండల నాయకుడు భీమయ్య అధ్యక్షతన సీపీఎం మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జబ్బార్, మండల కార్యదర్శి ఎం.బాల్యానాయక్ హాజరై మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీల్లో ఒక్క ఉచిత బస్సు ప్రయాణం తప్ప మిగిలిన పథకాలు పూర్తిస్థాయిలో అమలు చేయలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం నిత్యవసర ధరలను అదుపు చేయకుండా పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను పెంచి ప్రజలపై భారాలను మోపుతుందన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని అందుకుగాను ప్రజలను సమీకరించి ఆందోళన పోరాటాలు నిర్వహించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు జి.వెంకటయ్య, భాస్కర్, జమ్ములయ్య సూర్యవంశం రాము తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలపై ప్రచార బాధ్యత మీడియా అధికారులదే

- భారత ఎన్నికల ప్రధాన అధికారి



నవతెలంగాణ- వనపర్తి

ప్రపంచంలోనే అతి పెద్ద స్వతంత్ర సంస్థ అయిన భారత ఎన్నికల కమిషన్, ఎన్నికల నిర్వహణపై ప్రజల్లో పూర్తి అవగాహన కల్పించాల్సిన బాధ్యత దేశంలోని మీడియా నోడల్ అధికారులు, సోషల్ మీడియా నోడల్ అధికారులు, జిల్లా పౌర సంబంధాల అధికారులపై ఉందని భారత ఎన్నికల ప్రధాన అధికారి గ్యానేష్ కుమార్ అన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నుండి ఒక్కో మీడియా నోడల్ అధికారి, సోషల్ మీడియా నోడల్ అధికారి, డీపీఆర్‌ఓలకు న్యూఢిల్లీ లోని ఇండియా ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డెమొక్రసి అండ్ ఎలక్షన్ మేనేజ్మెంట్ శిక్షణ కేంద్రంలో బుధవారం ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రం నుండి సోషల్ మీడియా నోడల్ అధికారి, డిప్యూటీ సీఈఓ బి. హరిసింగ్, సోషల్ మీడియా నోడల్ అధికారి బి.భవాని శంకర్, వనపర్తి జిల్లా డీపీఆర్ఓ సీతారాం హాజరయ్యారు. ఈ సందర్భంగా భారత ఎన్నికల ప్రధాన అధికారి మాట్లాడుతూసుమారు 1.5 కోట్ల మంది ఉద్యోగులు ఎన్నికల విధుల్లో పని చేస్తారని పేర్కొన్నారు. అర్హత కలిగిన ప్రతి వ్యక్తి కి ఓటరు జాబితాలో పేరు నమోదు చేయించడం, స్థానికంగా జరిగే అన్ని ఎన్నికల్లో ప్రతి ఓటరు తన ఓటు ద్వారా తీర్పు చెప్పేందుకు ఎన్నికలు ఉన్నా లేకున్న సంవత్సరానికి రెండు సార్లు స్పెషల్ సమ్మరీ రివిజన్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ ప్రక్రి యలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎప్పటికప్పుడు జిల్లా ఎన్నిక అధికారుల ద్వారా సమావేశం నిర్వహిస్తూ వారికి అవగాహన కల్పించడమే కాకుండా వారు లేవనెత్తిన సమస్యలకు పరిష్కారం చూపుతున్నామన్నారు. ఎన్నికలను నిబంధనలకు అనుగుణంగా, చట్టబద్ధంగా, సమర్థవంతంగా నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. దేశంలో ఒక్క ఓటరు కొరకు పోలింగ్ స్టేషన్, వాహనాలు నడవలేని అటవీ ప్రాంతాల్లో గుర్రాలు, ఒంటె ల పై ఈవీఎంలను పోలింగ్ సిబ్బందిని తరలించి అక్కడి ఓటర్లు ప్రజాస్వామ్యంలో తమ ఓటు హక్కును వినియోగించుకునే విధంగా పనిచేస్తుందన్నారు. ఎన్నికల నిర్వహణ, తప్పులు లేని ఓటరు జాబితా రూపొందించడం పై ప్రజలకు, రాజకీయ ప్రతినిధులకు వారి భాగస్వామ్యం పై స్పష్టమైన అవగాహన కల్పించేందుకు కృషి చేయాలని ఆదేశించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో తమిళనాడు, జార?ండ్, న్యూ ఢిల్లీ ప్రధాన ఎన్నికల అధికారులు, అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుండి వచ్చిన మీడియా నోడల్ అధికారులు, సోషల్ మీడియా నోడల్ అధికారులు, డీపీఆర్ఓలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమం



నవతెలంగాణ -ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోని సాయిబాబా దేవాలయంలో గురువారం ఆలయ వ్యవస్థాపకులు, మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ కొత్తకోట దయాకర్ రెడ్డి తనయులు సిద్ధార్థరెడ్డి, కార్తిక్‌రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దయాకర్ రెడ్డి ఆశయ సాధన కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యదర్శి డి.ప్రభాకర్ రావు, జగదభిరెడ్డి, ఎస్టీడీ శ్రీనివాసులు, తిరుపతయ్య గౌడ్, వెంకటేష్, రామకృష్ణ, నవీ న్, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ్ పక్వాడా



రంగాపూర్‌లో పోషణ్ పక్వాడాలో పాల్గొన్న ఐసీడీఎస్ అధికారులు

నవతెలంగాణ- పెబ్బేరు

పెబ్బేరు మండలం రంగాపూర్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో గురువారం పోషణ్ పక్వాడా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి సుధారాణి పాల్గొని గర్భిణులు, బాలింతలకు పోషకాహారం ఉపయోగాల గురించి వివరించారు. తల్లులకు ప్రీస్కూల్ కార్యక్రమాల గురించి అవగాహన కల్పించి చిన్నారులకు అన్నప్రాసన్న చేయించారు.

ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ సీడీపీఓ బాలేశ్వరి, ఏసీడీపీఓ ఝాన్సీ లక్ష్మి, సూపర్వైజర్ వినోద, ఎం ఎల్‌హెచ్‌పి వినీలా, ఏఎన్ఎం శివకుమారి, అంగన్‌వాడీ టీచర్లు నర్మదా, రాదా, లలిత, ఆశ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

ఆరేపల్లిలో...

ఆత్మకూరు: మండలం ఆరేపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో గురువారం ఐసీడీఎస్, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం చేయించి గర్భిణు లు, బాలింతలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ లక్ష్మమ్మ మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు పోషకాలు ఎక్కువగా ఉండే ఆహార పదార్థాల తీసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ శ్రీలత, మెడికల్ సూపర్వైజర్ సురేందర్ గౌడ్, మెడికల్ ఆఫీసర్ నందకిషోర్, ఏఎన్ఎం, అంగన్వాడీ టీచర్లు సూర్యకళ ,ఆశమ్మ తదితరులు పాల్గొన్నారు.



ఎంపీ నిదులతో గ్రామాల అభివృద్ధి



సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న నాయకులు

నవతెలంగాణ -మదనాపురం

మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ సహకారంతో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని దేవరకద్ర నియోజకవర్గ ఇన్చార్జి కొండ ప్రశాంత్ రెడ్డి అన్నారు. మదనాపురం మండల కేంద్రంలోని వడ్డెర కాలనీలో రూ. 5లక్షల ఎంపీ నిధులతో చేపడుతున్న సీసీ రోడ్డు పనులను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకుండా ఆపడంతో గ్రామా లకు కేంద్ర నుండి వచ్చే నిధులన్నీ ఆగిపోయాయన్నారు. రేషన్ దుకాణంలో ఇచ్చే సన్న బియ్యానికి నిధులను కూడా కేంద్రమే ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మదనాపురం మండల అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, బాబు గౌడ్,కృష్ణ, శ్రీనివాస్, సంజీవ, కురుమన్న, వడ్డే రాజు, బురాన్, రమేష్, యాదగిరి, కొండన్న, బాలవర్ధన్, నితిన్ కుమార్ పరశురాం, పాపన్న వెంకటేష్, ప్రకాష్, రేణుకుమార్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
శుక్రవారం | ఏప్రిల్ 11, 2025 | www.navatelangana.com

జన జాతరను విజయవంతం చేయండి

• కేవీపీఎస్ జిల్లా నాయకులు చింతల నాగరాజు



నవతెలంగాణ-ఉప్పునుంతల

ఏప్రిల్ 11న మహాత్మ జ్యోతి రావు పూలే, ఏప్రిల్ 14న డాక్టర్ బీఆర్.అంబేద్కర్ జయంతులు, జన జాతరను జయ ప్రదం చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా నాయకులు చింతల నాగరాజు, మండల నాయకులు మాగాని ప్రశాంత్ కోరారు. ఈ నెలలో వారి జయంతి కార్యక్రమాలలో ఏప్రిల్‌ను మహనీయుల మాసంగా పాటించాలని పిలుపునిచ్చారు. గురువా రం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతున్న దేశానికి స్వాతం త్ర్యం వచ్చి 77ఏళు గడిచిన రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75ఏళ్ల అవుతున్న ఇప్పటికీ కుల వివక్ష, అంటరానితనం కొనసాగుతున్నాయన్నారు. ఆర్టికల్ 14, 15 ప్రకారం కుల వివక్ష, అంటరానితనం నేరమన్నారు. రాజ్యాంగం ప్రకారం మనుషులంతా సమానమేనని వివరించారు. జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫార సులు అమలు కావడం లేదని విమర్శించారు. కుల వివక్ష ఎక్కడ ఉంటే అక్కడ కేవీపీఎస్ ఉంటుందన్నారు. ఈనెల 11 నుంచి 14 వరకు పూలే, అంబేద్కర్ జనజాతరుల ను జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో అంబేద్కర్ యువజన సంఘం మండల నేతలు బొల్లె బాలయ్య, బొల్లె మహేష్, మహాత్మ జ్యోతిరావు పూలే జన జాతర నాయకులు నాగరాజు పాల్గొన్నారు.

'ఉపాధి పెండింగ్ డబ్బులు విడుదల చేయాలి'



నవతెలంగాణ-ఉప్పునుంతల

ఉపాధి కూలీల పెండింగ్ డబ్బులు విడుదల చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చింతల నాగరాజు డిమాండ్ చేవారు. మండల పరిధిలోని మర్రిపల్లి గ్రామంలో గురువారం ఉపాధి కూలీల పని ప్రదేశాన్ని సందర్శించి సమస్యలపై అధ్యయనం, సర్వే చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి కూలీల పెండింగ్ డబ్బులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా ఉపాధి కూలీల రేట్లను పెంచాలని ఉపాధి కూలీలకు రోజు కూలీ రూ.600 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధి పని ప్రదేశంలో టెంటు, మంచినీటి సౌకర్యం కల్పించాలని కోరారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి కుటుంబానికి జాబ్ కార్డ్ అందజేయాలన్నారు. ప్రతి ఏటా పెంచుతున్న కూలీ రేటు విషయంలో కేంద్రం వివక్ష చూపిస్తుందన్నారు. కొన్ని రాష్ట్రాలలో రూ.26 పెంచి, తెలంగాణ లో రూ.7 మాత్రమే ఇవ్వటంతో కూలీలకు నష్టం జరుగుతుందన్నారు. ఉపాధి పని దినాలు 200 రోజులు కల్పించాలని, క్యూబిక్ మీటర్ రేటు పెంచడం, దినసరి వేతనం రూ.600కు పెంచడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుంద న్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు ఉపాధి సీనియర్ మేట్ లక్ష్మయ్య, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు మాగాని ప్రశాంత్, వరలక్ష్మి, బాలమ్మ, వెంకటయ్య, లక్ష్మమ్మ, స్వరూప, మమత, ప్రభాకర్, శ్రీను, మాషయ్య, నారయ్య, కృష్ణవేణి, రూప, వినోద, శివ తదితరులు పాల్గొన్నారు.

మండల కేంద్రంలో చలివేంద్రం ఏర్పాటు



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

తాడూరు మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు వేసవి తీవ్రత వల్ల ప్రయాణికుల దాహం తీర్చడమే ముఖ్య ఉద్దేశమని ఎంపీడీవో ఆంజనేయులు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో వివిధ గ్రామాల నుంచి పనుల నిమిత్తం మండల కేంద్రానికి అధిక సంఖ్యలో ప్రజలు వస్తున్నట్లు గమనించి బస్టాండ్ కూడలిలో చలివేంద్రం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం అభినందనీయమని గ్రామ పంచాయతీ సిబ్బందిని అభినందించారు. ముఖ్యంగా ప్రజలు ఎండకు బయటికి వెళ్లకుండా 9గంటల నుంచి 12గంటల వరకు పనులు ముగించుకొని తమ ఇంట్లోకి చేరుకోవాలని ప్రజలకు సూచించారు. ఎండలు త్రివరంగ ఉండడం వల్ల వడదెబ్బకు గురయే అవకాశం ఉంది. అందుకు మండల ప్రజలు తలకు తలపాక గాని, టోపీ మొదలైన వాటిని తలపై ఉంచుకొని ఎండ తీవ్రత కొద్దిగా ఉపసమనం పొందవచ్చన్నారు. కార్యక్రమంలో ఏపీవో సిద్ధార్థ, పంచాయతీ కార్యదర్శి పవన్ కుమార్, మండల పరిషత్ సిబ్బంది జగన్, గ్రామపంచాయతీ సిబ్బంది ఇతరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ జాతర సన్నాహక సమావేశం



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

తాడూరు మండల కేంద్రంలో గురువారం అంబేద్కర్ జాతర సనాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పులి అంబేద్కర్ జాతర జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి శివప్రసాద్, మహనీయుల ఉత్సవాల కమిటీ చైర్మన్ గుట విజయ్, జాతర ముఖ్య సలహాదారు ఐతోలు లక్ష్మయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి జెడ్పి చిన్న వెంకటేష్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ పూలే అంబేద్కర్ జాతర ఏప్రిల్ 22న నాగర్‌కర్నూల్ జడ్పీ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని అన్ని మండల కేంద్రాలతో పాటు ఆయా గ్రామాల్లో అంబేద్కర్, పూలేవారసులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. అనంతరం 11వ తేదీ మండల కమిటీని ఎన్నుకోన్నుట్లు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు గడ్డం బంగారయ్య, జిల్లా ఉపాధ్యక్షులు, అధ్యక్షులు అంతటి కాశన్న, మాలమహానాడు సీనియర్ నాయకులు పర్వతాలు, బాలు, భీమయ్య, రాజు, పరశురాములు, సైదులు పాల్గొన్నారు.

మహనీయుల జాతర గోడపత్రిక విడుదల



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

బిజినపల్లి మండలం గుడ్లనర్వ గ్రామంలో బీఎస్పీ ఆధ్వర్యంలో మహనీయుల జయంతి ఉత్సవాల జాతర గోడపత్రికను ఆవిష్కరించారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే మరియు బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా ఈనెల 26న సాయంత్రం 4గంటలకు నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో మహనీయుల జయంతి ఉత్సవాల జాతర సభ నిర్వహిస్తున్నట్లు మండల అధ్యక్షులు పానుగంటి రాంచందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాగర్‌కర్నూల్ జిల్లా ఇన్చార్జి బండి పృథ్వీరాజ్ మాట్లాడుతూ బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఒకటే ఎజెండాతో పని చేస్తాయన్నారు. బహుజనుల సంక్షేమం, అభివృద్ధి, రాజ్యాధికారం, కొరకు పనిచేసే ఏకైక పార్టీ బహుజన సమాజ్ పార్టీ అన్నారు. బహుజనులకు రాజ్యాధికారం కేవలం బీఎస్పీతోనే సాధ్యమని సబ్బండ కులాలు ఏకమై బహుజన రాజ్యాధికారాన్ని సాధించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలోఅసెంబ్లీ అధ్యక్షులు కళ్యాణ్, మడుపు నాగేష్, నాగరాజు, బీఎస్పీ మండల అధ్యక్షులు పానుగంటి రాంచందర్, బీవీఎఫ్ జిల్లా అధ్యక్షులు వట్టెం వెంకటేష్, మండల ప్రధాన కార్యదర్శి వట్టెం శివకృష్ణ, బీఎస్పీ సీనియర్ నాయకులు లేట్ల ప్రశాంత్, లేట్ల శ్రీహరి, వట్టెం హరిహరన్, కొడిదల రమేష్, భానుప్రకాష్, దయాకర్, అంజి, గుడ్లనర్వ గ్రామ అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు, పెద్ద రాములు, లెట్ల బాలస్వామి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

'రాజీవ్ వికాసం పథకాన్ని సద్వినియోగపరుచుకోవాలి'



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

రాజీవ్ యువ వికాసం పథకాన్ని పెంట్లవెల్లి మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్సీ కార్పొరేషన్ ఏఈఓ జగదీష్ అన్నారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో లబ్ధిదారులకు పలు సూచనలు సలహాలను చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఒక్కరు రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగపరచుకోవాలని మీ సేవలో అప్లై చేసుకోవడానికి తెలియని వాళ్ళు ఎంపీడీవో కార్యాలయంలో సంబంధిత పత్రాలను అందజేయాలని వారు తెలియజేశారు. ఏప్రిల్ 14వ తారీకు వరకు ఈ పథకానికి చివరి గడువని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దేవేందర్, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, గ్రామ పంచాయతీ కార్యదర్శులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

గుంతలమయంగా

కల్వకుర్తి ప్రధాన రహదారి..!

• పట్టించుకోని అధికారులు, పాలకులు

నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

పట్టణంలోని పలు ప్రధాన రహదారులు గుంతలమయంగా మారి వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. పట్టణంలోని ఆర్టీసీ డిపో సమీపంలో ప్రధాన రహదారిపై పెద్ద గోతి ఏర్పడి



తరచూ ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మహబూబ్‌నగర్ చౌరస్తా నుంచి బస్టాండ్‌కు వచ్చే మధ్యలో బస్ డిపో దగ్గర రహదారికి గుంత ఏర్పడి, ఆ రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొంతమంది వాహనదారులు క్రింద పడి తీవ్రంగా గాయాలపాలయ్యారు. అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలు ఉన్నాయి. అదేవిధంగా పట్టణ సమీపంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి, కేజీబీవీ, ఆశ్రమ పాఠశాలలకు వెళ్లే రోడ్డు కంకర తేలి, గుంతలు ఏర్పడి ఉండటంతో వాహనదారులు, విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కల్వకుర్తి పర్యటన నేపథ్యంలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన రోడ్డుతో కార్యాలయాలకు, పాఠశాలలకు వెళ్లేందుకు చాలా అవస్థలు పడుతున్నామని స్థానికులు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. పట్టణంలోని



ప్రధాన రహదారితో పాటు, సబ్ రిజిస్టార్ కార్యాలయానికి వెళ్లే ప్రధాన రహదారి మరమ్మత్తులను వెంటనే చేపట్టే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరారు.

పెంచిన ధరలను తగ్గించాలి : సీపీఐ(ఎం)



బిజినపల్లిలో..



బల్మూరులో..

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి రాకముందు 2014లో బండ గ్యాస్ సిలిండర్ ధర రూ.405 ఉంటే ఈరోజు రూ.930లకు పెంచుకుంటూ పోయాడని పేదలకు భారంగా మారిందని వెంటనే గ్యాస్ ధరలు తగ్గించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం బిజినపల్లి మండల కేంద్రంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యులు జి.అశోక్ మాట్లాడుతూ ప్రపంచ దేశాల నుంచి దిగుమతి చేసుకునే క్రూడ్ ఆయిల్ చమురు ధరలు తగ్గిన కేంద్ర ప్రభుత్వం తగ్గించకుండా భారాలు మోపడం దుర్మార్గమన్నారు. దీన్ని సీపీఐ(ఎం) పార్టీగా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, వెంటనే పెంచిన బండ గ్యాస్ ధరను తగ్గించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిచో రాబోయే కాలంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు చంద్రశేఖర్, మల్లేష్, శివ, మల్లేష్, తదితరులు ఉన్నారు.

బల్మూరు : కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిలు బండ గ్యాస్ ధరలను తగ్గించాలని సీపీఐ(ఎం) నాయకులు, మండల కార్యదర్శి శంకర్ నాయక్ డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని వివిధ గ్రామాలలో మహిళలతో ఖాళీ సిలిండర్లతో నిరసనలు చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు ఎండి.లాల్ హైమద్, గ్రామ కార్యదర్శి బాబర్, బాలు, భాస్కర్, నాయకులు శ్రీరామ్, కృష్ణ, హథిరాం తదితరులు ఉన్నారు.

పెద్దకొత్తపల్లి : కేంద్ర ప్రభుత్వంలోని బీజేపీ ప్రభుత్వం పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని మండల సీపీఐ(ఎం) కార్యదర్శి దశరథం డిమాండ్ చేశారు. గురువారం మండల పరిధిలోని కల్వకోల్ గ్రామంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్‌లో మహిళలతో కలిసి ఖాళీ సిలిండర్‌తో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కల్వకోల్ గ్రామ కార్యదర్శి పెబ్బేటి శంకర్, నాయకులు సతీష్, నాగేంద్రం, వెంకటస్వామి, సురేష్, రేణుక తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ డెస్క్ : కోడేరు మండల కేంద్రంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పెంచిన పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను తగ్గించాలని నిరసన తెలిపారు . కార్యక్రమంలో కోడేరు సీపీఐ(ఎం) గ్రామ కార్యదర్శి పి.రవి, మాజీ ఉప సర్పంచ్ కాకం లక్ష్మయ్య, వీ.రవి, సి.పర్వతాలు, శ్రీకృష్ణ, వి.ధర్మయ్య, బద్దుల సలేశ్వరం, నరసింహ, వీ.ధర్మయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



పెద్దకొత్తపల్లిలో..



కోడేరులో..

కులవివక్షపై పోరాటాలు నిర్వహిస్తాం

• కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న

నవతెలంగాణ-తెలకపల్లి

పూలే, అంబేద్కర్ స్ఫూర్తితో కుల వివక్షతపై పోరాట నిర్వహిస్తామని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న అన్నారు. గురువారం మండల పరిధిలోని ఆలేరు, బొప్పల్లి, గడ్డంపల్లి, రాయిపాకుల గ్రామాలలో కుల వ్యవస్థ అంటరానితనంపై సర్వేలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి ఆధునిక యుగంలో కూడా గ్రామాలలో కులవివక్ష అంటరానితనం ప్రత్యక్షంగా, పట్టణాల్లో పరోక్షంగా కొనసాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దళితులకు గుడిలో ప్రవేశం లేని శివ స్వాములు మాల వేసుకునే అప్పుడు దేవాలయానికి దళితులను రానివ్వరని గ్రామాలు, బతుకమ్మ ఆడనీయని గ్రామాలు, దసరా పండుగ ఇంకా అనేక రూపాల్లో కుల వివక్ష అంటరానితనం కొనసాగుతుందన్నారు. వీటన్నిటిని పారద్రోలటానికి ఉన్న చట్టాలు జీవోలు రాజ్యాంగబద్ధమైన హక్కులను పాలకవర్గాలు అమలు చేయడంలేదన్నారు. ఈ వివక్ష రూపాలపై ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలు నిర్మించాలన్నారు. ఏప్రిల్ నెల మొత్తాన్ని మహనీయుల మాసంగా కేవీపీఎస్ ప్రకటించి కుల వివక్ష అంటరానితనం ఎక్కడ కొనసాగితే అక్కడ ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటం నిర్మించాలన్నారు. కులవివక్ష అంటరానితనాన్ని సమూలంగా నిర్మూలనకు కేవీపీఎస్ సన్నద్ధమవుతుందన్నారు. కుల వివక్ష, అంటరానితనం, కుల దురహంకారహత్యలు, సాంఘిక బహిష్కరణలు ఇలాంటి వాటిని పారద్రోలటానికి ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలు, రాజ్యాంగ



హక్కులు, చట్టాలు అమలుకోసం ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు. సామాజిక ఉద్యమ ప్రతిఘటన పోరాటాలను సామూహికంగా పౌర సమాజం కూడా బలపరచాలని ఆయన కోరారు. ఏప్రిల్ 1 నుంచి 10 వరకు క్షేత్రస్థాయిలో గ్రామీణ కుల వివక్షపై సర్వే నిర్వహిస్తామని 11 నుంచి 14 వరకు పూలే, అంబేద్కర్ జయంతి సభలు నిర్వహించి ఏప్రిల్ 15 నుంచి 30 వరకు ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలు నిర్మిస్తామన్నారు. 1955 పౌర హక్కుల పరిరక్షణ చట్టం ప్రకారంగా ప్రతి నెల చివరి రోజున పౌర హక్కుల పరిరక్షణ దినం నిర్వహిస్తూ కులవివక్షకు వ్యతిరేకంగా ప్రజల్ని చైతన్యవంతులు చేయాలన్నారు. జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫారసుల ప్రకారంగా ప్రతివారం చివరి రోజున కుల వివక్షపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు కుల వివక్ష నిర్మూలనకు కృషి చేయాలని చెప్పారు. కుల వివక్షపై ప్రతిఘటన పోరాటాల్లో అన్ని రాజకీయ పార్టీలు, సంఘాలు, వ్యక్తులు, శక్తులు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వెంకట్, లక్ష్మయ్య, రాములు, హరిష్, రమేష్, అఖిల్, కాశన్న, కృష్ణ, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

సన్న బియ్యం పంపిణీ

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

బిజినేపల్లి మండల పరిధిలోని నందివడ్డేమాన్ గ్రామంలో గురువారం నాలుగు రేషన్ షాప్‌లో సన్న



బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మిద్దె రాములు, డీసీసీ ఉపాధ్యక్షులు బంగారి పర్వతాలు ప్రారంభించారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ లింగారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆవుల రాములు, చంద్రశేఖర్ రెడ్డి, మ్యాతరి సత్యం, డాక్టర్ వేణు, మాజీ సర్పంచ్ గొల్ల కురుమయ్య, కదారి వెంకటయ్య, కరుణాకర్ రెడ్డి, చిన్న కృష్ణారెడ్డి, రేషన్ షాప్ డీలర్లు వేణుగోపాల్, శెట్టి రాజేష్, అబ్బ నరేందర్, పంబ చంద్రకళ చెన్నయ్య వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు , నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కల్వకుర్తి : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పంపిణీ పథకం దేశ చరిత్రలోనే చిరస్థాయిగా నిలిచిపోతుందని మాజీ సర్పంచ్ ఆనంద్‌కుమార్



అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని తొమ్మిదవ వార్డు సంజాపూర్ గ్రామంలో గురువారం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా శిరసనగండ్ల బ్రహ్మోత్సవం



నవతెలంగాణ-చారకొండ

రాష్ట్రంలోనే రెండవ భద్రాదిగా పిలవబడుతున్న నాగర్‌కర్నూల్ జిల్లా, చారగొండ మండల పరిధిలోని శిరసనగండ్ల, సీతారామచంద్రస్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాలలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే పెద్ద తేరు, రథోత్సవం గురువారం ఉదయం 5.30గంటలకి అశేష జనసంద్రం మధ్యన రామ స్మరణంతో వైభవంగా జరిగింది. ఉత్సవాల సమయంలో వాహనంపై పలు దేవతల ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు. బ్రహ్మోత్సవం పెద్ద తేరును చూడటానికి రాష్ట్రంలోని నలుమూలల నుంచి భక్తులు భారీగా తరలివచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. శిరసనగండ్ల గుట్ట ఆవరణ మొత్తం భక్తులతో కిక్కిరిసిపోయింది. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రామశర్మ, ఆలయ ఈవో ఆంజనేయులు, మేనేజర్ నిరంజన్, అర్చకులు లక్ష్మణ్ శర్మ, మురళీధర్ శర్మ, సీతారామ శర్మ, కోదండ రామశర్మ రఘు శర్మ, ప్రవీణ్ శర్మ, అనంతరామ శర్మ, భాస్కర శర్మ, భక్తులు పాల్గొన్నారు.



'మొలకెత్తని బ్యాగుల్లో కొత్త విత్తనాలు నాటాలి'

నవతెలంగాణ - ఊరుకొండ



మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాల్లో గల నర్సరీలలో మొలకెత్తని బ్యాగుల్లో కొత్త విత్తనాలు నాటాలని ఎంపీడీవో కృష్ణయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని రాచాలపల్లి గ్రామాల్లో నర్సరీలను సందర్శించారు. రాచాలపల్లి నర్సరీలో బ్యాగుల్లో మొలకెత్తిన మొక్కలు ఇతర బ్యాగుల్లోకి ఎలా మార్చాలని ఇదివరకే డీఆర్‌డీఓ ద్వారా టెక్నికల్ అసిస్టెంట్లకు, ఫీల్డ్ అసిస్టెంట్లకు తెలిపారని ఎంపీడీవో తెలిపారు. ఊర్కొండ నర్సరీలో మొల కత్తని బ్యాగుల్లో కొత్త విత్తనాలు నాటుటకు ఇదివరకే డీఆర్‌డీఓ ఆదేశించిన ఇప్పటివరకు విత్తనాలు నాటలేదని పంచాయతీ కార్యదర్శిని హెచ్చరించినట్లు ఎంపీడీవో తెలిపారు. మండల కేంద్రంలోని నర్సరీలో రెండురోజుల్లో విత్తనాలు నాటడం పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ఏపీవో నర్సింహా, పంచాయతీ కార్యదర్శి రామస్వామీ, టీఏలు రోజా టి.బాలరాజ్, ఫీల్డ్ అసిస్టెంట్స్ ప్రమోద్ కుమార్ పాల్గొన్నారు.

'అంగన్వాడీ పదవీ విరమణ బెనిఫిట్స్ ఇవ్వాలి'

నవతెలంగాణ - బల్మూరు



అంగన్వాడి టీచర్లుగా పదవీ విరమణ చేసిన టీచర్లకు బెనిఫిట్స్ ప్రభుత్వం వెంటనే కల్పించాలని కోరుతూ గురువారం మండల రిటైర్డ్ టీచర్లు మండల కేంద్రంలోని సమగ్ర సీసీ అభివృద్ధి కార్యాలయంలో సీడీపీఓ దమయంతికి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తాము గత 43ఏళ్లుగా అంగన్వాడీ కేంద్రాలలో గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు, ప్రభుత్వ కార్య క్రమాలలో సంక్షేమ పథకాల అభివృద్ధిలో భాగస్వామ్యయమయ్యామన్నారు. అలాంటి మాకు రిటైర్డ్ సమయంలో ఎలాంటి బెనిఫిట్స్ ఇంతవరకు అందలేదని ఇకనైనా ప్రభుత్వం అధికారులు స్పందించి తమకు రావలసిన రిటైర్డ్ బెనిఫిట్స్‌ను తక్షణ సహాయం కింద లక్ష రూపాయలను వెంటనే ఇస్తామని ఇప్పటికీ ఇవ్వలేద ని తెలిపారు. సంబంధిత అధికారులు స్పృహ ప్రభుత్వం స్పందించి రిటైర్డ్ అయిన అంగన్వాడీ టీచర్లకు, ఆయాలకు న్యాయం చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.

తెలుగు విభాగంలో డాక్టరేట్ పట్టా



నవతెలంగాణ-వంగూరు

మండలంలోని రంగాపూర్ గ్రామానికి చెందిన అల్లే నాగయ్యకు ఉస్మాని యా విశ్వవిద్యాలయం హైదరాబాద్ తెలుగు విభాగంలో దాశరథి రంగాచార్య జీవితం సాహిత్యం సమగ్ర పరిశీలన అనే అంశంపై డాక్టర్ జ్యోత్స్న ప్రభ పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేసినందున పీహెచ్‌డీ పట్టాను అందజేశారు. నాగర్‌కర్నూల్ జిల్లా వంగూరు మండలం రంగాపూర్ గ్రామానికి చెందిన అల్లే బాలస్వామి, లక్ష్మమ్మ దంపతులకు జన్మించిన ఏకైక కుమారుడు అల్లి నాగయ్య ఉన్నత విద్యను అభ్యసించి పీహెచ్‌డీ పట్టాను పొందారు. ప్రాథమిక హై స్కూల్ విద్యను రంగాపూర్‌లో, ఇంటర్ జూనియర్ కళాశాల కల్వకుర్తిలో, బీఏ ఆచార్య కండవల్లి లక్ష్మీరంజనం ప్రాచ్య కళాశాలలో, ఎంఏ ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాలలో పూర్తిచేసి పీహెచ్‌డీలో ప్రవేశం పొంది దాశరథి రంగాచార్య జీవితం సాహిత్యం సమగ్ర పరిశీలన అనే అంశంపై పరిశోధన చేసి పీహెచ్‌డీ పట్టాను పొందడం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్నేహితులు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

ఘనంగా గోపిరెడ్డి సుధాకర్ రెడ్డి వర్ధంతి

నవతెలంగాణ- కల్వకుర్తి టౌన్

నేతాజీ యువజన సంఘం సభ్యులు, మాజీ ఎంపీటీసీ గోపిరెడ్డి సుధాకర్ రెడ్డి వర్ధంతిని నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో స్థానిక నాయకులు గురువారం ఘనంగా జరుపుకున్నారు. కూరగాయల మార్కెట్‌లో ఉన్న సుధాకర్ రెడ్డి విగ్రహానికి మాజీ సర్పంచ్‌లు ఆనంద్ కుమార్, సుదర్శన్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నేతాజీ యువజన సంఘం సభ్యులు ప్రమోద్ కుమార్, గోపిరెడ్డి భీమ్ రెడ్డి, చిన్న రాంరెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, రమాకాంత్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ గోరేటి శ్రీనివాసులు, శ్రీధర్ రెడ్డి, శానవాజ్ ఖాన్, జమ్ముల శ్రీకాంత్, దామోదర్ రెడ్డి, పడకంటి వెంకటేష్, రవి గౌడ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి టాస్క్ సీఓఓ పరామర్శ

నవతెలంగాణ- వెల్దండ

మండల పరిధిలోని ఈదమ్మ బండ తండాకు చెందిన వద్యావత్ మహిపాల్ కుటుంబాన్ని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మంగళవారం పరామర్శించి ఓదార్చారు. మహిపాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు తక్షణ ఆర్థిక సహాయం అందించడంతో పాటు, వారికి అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇవ్వడం ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లాలు నాయక్, మాజీ ఉప సర్పంచ్ రాజు నాయక్, మహిపాల్, శత్రు, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయ స్వామి దేవాలయం ప్రారంభం

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

బిజినపల్లి మండల కేంద్రంలో శ్రీకృష్ణ శిలతో నిర్మించిన సిరి సంపదల భక్తాంజనేయ స్వామి ఆలయ పున ప్రతిష్టాపన, నూతన వినాయకుడు, దత్తాత్రేయ స్వామి, నవగ్రహాలు, నాగదేవతల ప్రతిష్టపనులు ఏప్రిల్ 11 నుంచి 13 వరకు జరగనున్నాయి. బిజినేపల్లిలో స్వయంభుగా వెలసిన శ్రీశ్రీశ్రీ సిరిసంపదల భక్తాంజనేయ స్వామి వారికి చాలా ప్రత్యేకత ఉంది. ప్రతిరోజు సూర్యోదయం సమయంలో సూర్యకిరణాలు నేరుగా స్వామి వారి పైన పడడం ఇక్కడి ప్రత్యేకత ఆంజనేయ స్వామి ఆలయానికి ఆంజనేయ మాలధారణ గురు స్వామి, మరియు ఆలయ పూజారి మఠం వరప్రసాద్, గడ్డం సత్యనారాయణ ఆలయ పునరుద్ధరణ కోసం వీరు చాలా కృషి చేశారు. వీరు ఆలయం కోసం చేసిన కృషి నేటికీ ఫలించిందని, ఈ సమయంలో వారు లేకపోవడం చాలా బాధాకరమనీ ఆలయ కమిటీ సభ్యులు వారి సేవలను కొనియాడారు.

'భీమ్ దీక్ష సభను విజయవంతం చేయండి'



తెలకపల్లి : భీమ్ దీక్ష ముగింపు సభను విజయవంతం చేయాలని స్వేరోస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డపాకుల శివశంకర్ అన్నారు. గురువారం మండల పరిధిలోని ఆలేరు గ్రామంలో స్వేరోస్ జిల్లా నాయకులు మల్లేష్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈనెల 13న తలకొండపల్లిలో జరగబోయే భీమ్ దీక్ష ముగింపు సభ గోడపత్రికలను విడుదల చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ భీమ్ దీక్ష ద్వారా జ్ఞానం పొందేలా ప్రజలందరినీ చైతన్య పరుస్తున్నామని తెలిపారు.ప్రతి ఒక్కరూ తలకొండపల్లిలో జరగబోయే ముగింపు సభకు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో స్వేరోస్ జిల్లా నాయకులు కొమ్ము రమేష్, మాజీ మండల అధ్యక్షులు తిరుపతి, ప్రవీణ్, వినోద్ పాల్గొన్నారు.

ఫోక్సో కేసులో నిందితునికి.. 26 సంవత్సరాల 6 నెలల జైలుశిక్ష

- రూ.8 వేలు జరిమానా
- బాధితురాలికి ఐదు లక్షల పరిహారం
- ఎస్పీ యోగేష్ గౌతమ్



నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట జిల్లా కోర్టులో ఫోక్సో కేసులో నిందితుడిగా ఉన్న టప్ప భానుపై నేర నిరూపణ అయినందున నారాయణపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ నిందితుడికి 26 సంవత్సరాల, 6 నెలల కఠిన కారాగార జైలు శిక్షతోపాటు రూ.8 వేలు జరిమానా విధించడం జరిగిందని, బాధితురాలికి ప్రభుత్వం నుంచి రూ.5 లక్షల పరిహారం ఇవ్వాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సూచించారని ఎస్పీ యోగేష్ గౌతమ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాల్లోకి వెళితే నారాయణపేట జిల్లా ధన్వాడ మండలానికి చెందిన మైనర్ బాలికను టప్ప భాను (23) తండ్రి కీ.శే. నరసింహులు, ధన్వాడ మండలానికి చెందిన ఫిర్యాదు రాలుకు ముగ్గురు కూతుర్లు రెండో కూతురు, చిన్న కూతురు ఇద్దరు కలిసి తేది:16 మార్చి 2024 నాడు ధన్వాడ సంత బజారుకి చెప్పులు తీసుకోవడానికి వెళ్లి కొంత సమయానికి చిన్న కూతురు ఒక్కతే తిరిగి ఇంటికి రాగా అక్క ఎక్కడికి వెళ్లిందని అడగగా ఎవరో ఒక అతను వచ్చి అక్కను బలవంతంగా ఎక్కడికో లాక్కెళ్లాడని తెలిపింది. మేమంతా చుట్టుపక్కల వెతకగా ఎక్కడ మా రెండో కూతురు కనపడ లేదని తేది:17 మార్చి 2024 నాడు మధ్యాహ్నం 3 గంటల సమయంలో ఇంటికి రాగా ఆమెను ఎక్కడికి వెళ్లావు అని అడగగా టప్పా భాను అనే వ్యక్తి నేను, చెల్లి ఇద్దరం చెప్పులు తీసుకుంటుండగా అతను వచ్చి నన్ను బలవంతంగా నా చేయి పట్టుకుని లాక్కెళ్లి పక్కనే ఉన్న పాడుబడిన ఇంట్లో బంధించి ఎవరికైన చెబితే చంపుతానని బెదిరించి నిర్బంధించాడు. ఆ రాత్రి అనేక సార్లు శారీరకంగా బలవంతంగా కలిసినాడని తెలిపింది. నా కూతుర్ని బలవంతంగా లాక్కెళ్ళి, శారీరకంగా అనుభవించిన అట్టి వ్యక్తిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ధన్వాడ పోలీస్ స్టేషన్లో బాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు ధన్వాడ ఎస్సై రమేష్ కేసు నమోదు చేయగా సీఐ రాజేందర్‌రెడ్డి ఇన్వెస్టిగేషన్ చేసి కోర్టులో చార్జిషీట్ నమోదు చేయడం జరిగిందని తెలిపారు. డీఎస్పీ ఎన్.లింగయ్య సూచనల మేరకు.. సీఐ రాజేందర్ రెడ్డి, ఎస్ఐ రమేష్‌ల ఆదేశాల మేరకు.. కోర్టు లైజనింగ్ అధికారి ఏఎస్ఐ కృష్ణయ్య గౌడ్, సీడీఓలు అరవింద్ కుమార్, హెచ్ జీ హనుమంతులు కోర్టులో సాక్షులను క్రమ పద్ధతిలో ప్రవేశ పెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆకుల బాలప్ప ముదిరాజ్ కోర్టులో వాదనలు వినిపించగా నేరస్తునిపై నేర నిరూపణ అయినందున నారాయణపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి నేరస్తునికి శిక్ష ఖరారు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. ఈ కేసులో నిందితుడికి శిక్ష పడడంలో బాగా పనిచేసిన పోలీస్ అధికారులను, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆకుల బాలప్ప ముదిరాజ్, కోర్టు లైజనింగ్ అధికారి కోర్టు డ్యూటీ అధికారులను ఎస్పీ అభినందించి త్వరలో రివార్డు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. నారాయణపేట జిల్లా పరిధిలో ఎవరైన మహిళలను, అమ్మాయిలను, చిన్న పిల్లలను వేధించిన, హింసించిన చట్ట ప్రకారం అట్టి వ్యక్తులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ హెచ్చరించారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యం

- కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు ఎం. రమేష్



నవ తెలంగాణ - మహబూబ్‌నగర్ డెస్క్

గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం అని పెద్ద జట్రం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం. రమేష్ అన్నారు. ఎస్సీ సబ్ ప్లాన్ కింద మండలంలోని పెద్ద జట్రం గ్రామంలోని ఎస్సీ వాడలో నాలుగు లక్షల నిధులతో సీసీరోడ్డు, మూడు లక్షల నిధులతో మురికి కాలువ నిర్మాణ పనులు గత రెండు రోజుల నుంచి కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ఎం. రమేష్ మాట్లాడుతూ ప్రతి గ్రామం అభివృద్ధి వైపు అడుగులు వేయాలనే ఉద్దేశంతో ప్రజా ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు. ప్రజాపాలనలో నిరుపేదల కలలు సహకారం కోసం అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు. ఎన్నికల హామీ మేరకు..ప్రజల అభివృద్ధి కోసం సంక్షేమ పథకాలు ప్రవే శపెట్టి అమలు చేస్తున్న ఘనత ప్రజా ప్రభుత్వంకు దక్కుతుందన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలు అన్ని రంగాల్లో రాణించే విధంగా ఆర్థికంగా చేయూతను అందిస్తూ మహిళలను కోటీశ్వరులను చేయ టమే లక్ష్యంగా పనిచేస్తూ ముందుకు సాగుతుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లి పథకాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించటానికి కృషి చేయడం జరుగుతుందన్నారు.

సన్న బియ్యం పంపిణీ



నవతెలంగాణ - మరికల్

చౌకధరల దుకాణాల నుంచి ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యాన్ని మండలంలోని ఇబ్రహీంపట్నం , మాధవరం, గ్రామంలో గురువారం తహసీల్దార్ అనిల్ కుమార్, జిల్లా నాయకులు సూర్య మోహన్ రెడ్డి సన్న బియ్యం పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా సూర్యమోహన్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం దొడ్డు బియ్యం, కూడా సరిగా సరఫరా చేయలేదని 10 సంవత్సరాలలోపు ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,18 నెలలో ప్రజా పాలనలో పేద ప్రజలకు, కరెంట్ బిల్లు, ఫ్రీ బస్సు, పేదలకు సన్నబియ్యం, ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కుతుందని అన్నారు. ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ ఇచ్చిన హామీలను నిరంతర ప్రక్రియ ద్వారా పనులు చేపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సుధాకర్ రెడ్డి, పంచా యతీ సెక్రెటరీ కవిత, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు హరీష్ కుమార్, యూత్ మండల అధ్యక్షులు కాటే కొండ ఆంజనేయులు, డీలర్ జిల్లా కోశాధికారి తిరుపతిరెడ్డి, నారాయణ ,రవి కుమార్, రాజేశ్వర్ రెడ్డి , జనార్ధన్, ముకుంద రెడ్డి, కాంగ్రెస్ నాయకులు రఘుపతి రెడ్డి, సత్య నారాయణ, రాజు, దూల శీను, తెలుగు శివ, శ్యాంసుందర్ రెడ్డి, పెద్ద కట్టప్ప, ఆవుల భీమరాజు, మాజీ ఎంపీటీసీ ఆంజనేయులు, రాజు, కొండారెడ్డి, మాజీ సర్పంచులు, వార్డ్ మెంబర్, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యకర్త కుటుంబాన్ని.. పరామర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ - దామరగిద్ద

కాంగ్రెస్ కార్యకర్త కుటుంబాన్ని ఎమ్మెల్యే పర్ణికరెడ్డి, కుంభం శివకుమార్ రెడ్డి, బండి వేణులు గురువారం పరామర్శించారు. దామరగిద్ద మండలం ఆశాన్ పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త నిఖిల్ రెడ్డి, పార్టీ ఆపద సమయములో వార్డ్ మెంబర్ 2 నుంచి అప్పుడున్న అధికార పార్టీ నాయకుల బెదిరింపులకు బెదరక గట్టిగా నిలబడి మద్దతిచ్చి మెజార్టీ రావడానికి కృషి చేసిన నిఖిల్ రెడ్డి దుర్మరణాన్ని జీర్ణించుకోలేకపోతున్నామని పేర్కొన్నారు.



మే 20న జరిగే జాతీయ సమ్మెను జయప్రదం చేయండి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జీ. వెంకట్రామరెడ్డి



నవ తెలంగాణ - మహబూబ్‌నగర్ డెస్క్

మే 20 న జరిగే జాతీయ సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జీ. వెంకట్రామరెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎస్సీ కమిటీ హాల్‌లో జరిగిన సామాజిక న్యాయం సీఐటీయూ అవగాహన అలాగే మే 20న జరిగే సమ్మె విజయవంతం కోసం మండల స్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు వెంకట్రామరెడ్డి హాజరై మాట్లాడుతూ శ్రమ దోపిడీ, సామాజిక అనిచివేత, వివక్షల అంతంకు పోరాడుతామన్నారు . కార్మికులకు నష్టం కలిగించే నాలుగు కార్మిక కోడ్‌లను రద్దు చేయాలన్నారు. కనీస వేతనం రూ.26,000 అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ నారాయణ , అంగన్‌వాడీ కార్యకర్తలు , ఆశా వర్కర్స్ , వీవోఏ లు, గ్రామ పంచాయతీ కార్మికులు, భవ నిర్మాణ కార్మికులు , బీడీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ - నారాయణపేట

కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ ధర రూ.50 పెంపు నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జీ.వెంకట్రామరెడ్డి డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరలకు వ్యతిరేకంగా గురువారం జిల్లా కేంద్రం లోని అంబేద్కర్ చౌరస్తా దగ్గర నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో చమురు ధరలు తగ్గితే ఏ దేశంలోనైనా గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గుతాయని కానీ భారతదేశంలో మాత్రం భిన్నంగా ధరలను పెంచుతున్నారని విమర్శించారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన రోజు రూ. 400లు ఉన్న గ్యాస్ ప్రస్తుతం వెయ్యి రూపాయలు దాటిందన్నారు. ఫలితంగా నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి ప్రజల కొనుగోలు శక్తి తగ్గుతుందని, అంతిమంగా వస్తు సేవలకు గిరాకీలు పడిపోయి వస్తువులను ఎవరూ కొనుగోలు చేయరని, దీంతో ఆర్థిక మాంద్యం తాండవిస్తుందని అన్నారు. ఇది దేశ భవిష్యత్తుకే ప్రమాదకరమని అన్నారు. ప్రజల ఉపాధిని ఆదాయాన్ని పెంచాల్సిన ప్రభుత్వం ఇష్టారీతిలో గ్యాస్ తదితర నిత్యావసర వస్తువుల ధరలను పెంచుకుంటూ పోతే వృద్ధిరేటు ఎలా సాధ్యమని ప్రశ్నించారు. లబ్ధిదారుల ఖాతాలో వేసే గ్యాస్ సబ్సిడీని కూడా పూర్తిగా తగ్గించారని, ప్రజలు ఐక్యంగా ఉద్యమించకపోతే సబ్సిడీని రద్దు చేసే అవకాశం ఉందని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తెచ్చే ప్రయత్నం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గోపాల్, అంజిలయ్య గౌడ్, కాశప్ప ,దస్తప్ప, ప్రకాశ్ ,భీంశప్ప ,మల్లేష్, గోవింద్, రాములు, పవన్, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



శాంతియుతంగా శోభాయాత్రలు నిర్వహించుకోవాలి : ఎస్పీ

నవ తెలంగాణ - నారాయణపేట

నారాయణపేట జిల్లాలో హనుమాన్ జయంతి శోభాయాత్రలను శాంతియుతంగా నిర్వహించుకోవాలని ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. నారాయణపేట జిల్లాలో ఈ నెల12న హనుమాన్ జయంతిని పురస్కరించుకొని జిల్లా పరిధిలోని అన్ని మండలాలకు చెందిన ఉత్సవ కమిటీ సభ్యులు, విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్, హిందూ మత పెద్దలతో ఎస్పీ యోగేష్ గౌతమ్ గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా ఉత్సవ కమిటీ సభ్యులతో మాట్లాడి వారి సలహాలు సూచనలు ఎస్పీ స్వీకరించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలో హనుమాన్ జయంతి శోభాయాత్రలను శాంతియుతంగా నిర్వహించుకోవాలని, అందుకు పోలీసు శాఖ నుంచి పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. శోభాయాత్ర సమయంలో ఉత్సవ కమిటీ నిర్వాహకులు విధిగా వాలంటీర్లను ఏర్పాటు చేసుకుని ప్రజలకు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. ముందుగా జిల్లా పరిధిలో ఎక్కడ శోభ యాత్ర నిర్వహించిన పోలీస్ పర్మిషన్, (సమాచారం)తో నిర్వహించుకోవాలని, అందుకు తగిన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పెద్దలు, చిన్న పిల్లల ఆరోగ్యం దృష్టిలో



ఉంచుకొని పెద్ద సౌండ్ వచ్చే డీజే లను అనుమతించేది లేదని లౌడ్ స్పీకర్లను, బ్యాండ్, డోలులను ఉపయోగించుకోవాలని సూచించారు. సోషల్ మీడియాలో ఒక మతాన్ని కించపరుస్తూ పోస్టులు చేయరాదని ఎవరికీ ఎలాంటి సమాచారం తెలిసిన వెంటనే తప్పనిసరిగా సంబంధిత లోకల్ పోలీసులకు, డయల్100 కు సమాచారం ఇవ్వాలని ,వాటిని వెంటనే పరిష్కరించడం జరుగుతుందన్నారు. సోషల్ మీడియాలో ఒక సమాచారని షేర్ చేసే ముందు జాగ్రత్తగా షేర్ చేయాలని సూచించారు. ప్రస్తుతం ఏఐ టెక్నాలజీ ఉన్నందున కొంతమంది కావాలని ముఖాలను మార్చి తప్పుడు



పోస్టులు సృష్టిస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారని , అలాంటి వారిపై పూర్తిస్థాయిలో జిల్లా స్థాయిలో సోషల్ మీడియా కంప్లైంట్ సెల్ ద్వారా నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అట్టి వ్యక్తుల పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.శోభయాత్రలో ఎలాంటి అలజడి సృష్టించాలని చూసిన అట్టి వ్యక్తులు ఎలా ంటి వారైన చట్ట ప్రకారం పక్కా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అందుకు బాధ్యులుగా ఉత్సవ కమిటీ సభ్యులు ఉంటారని తెలిపారు. ఉత్సవ కమిటీ సభ్యుల సూచనల మేరకు కలెక్టర్ పర్మిషన్‌తో హనుమాన్ జయంతి రోజు వైన్ షాపులు బంద్ చేయడానికి చూస్తామని తెలిపారు. ప్రజలంతా కుల మతాలకు అతీతంగా తమ పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలని, అందుకు పోలీస్ వారి పూర్తి సహకారం ఉంటుందని ఉత్సవ కమిటీ సభ్యులు పోలీస్ శాఖకు పూర్తిగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నల్లపు లింగయ్య, సీఐ లు రాజేందర్ రెడ్డి, సైదులు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్, విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు డాక్టర్ రాంబాబు, నందు నామాజీ, ప్రవీణ్, కన్న శివ కుమార్, మురళీ బట్టడ్, పోషల్ వినోద్, వివిధ మండలాల నుంచి విశ్వవిందు పరిషత్, బజరంగ్ దళ్ అధ్యక్షులు, కార్యదర్శులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్‌సేవలు అభినందనీయం: ఎమ్మెల్యే



నవతెలంగాణ - నారాయణపేట

నారాయణ పేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చేపడుతున్న సామాజిక సేవలు ఎంతో అభినందనీయం అని ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి, కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. గురువారం బాలాజీ గోల్డ్ , సిల్వర్ ప్రైవేట్ లిమిటెడ్, కార్పొరెట్ సోషల్ రెస్పాన్స్ బులిటి, లయన్స్ లైఫ్ చారిట్రబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ సరిత హరి నారాయణ్ బట్టడ్ నేతృత్వం లో పట్టణంలోని ఎర్ర గుట్ట దగ్గర గల కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థినీలకు రూ.5 లక్షల విలువ గల బెంకర్ బెడ్లను అందజేసే కార్యక్రమానికి కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం పట్టణంలోని మహంకాళి వీధిలో హరి నారాయణ బట్టడ్ నివాసంలో రూ. 5 లక్షలతో ఏర్పాటు చేసిన కంప్యూటర్ శిక్షణా కేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సభ్యులు సేవా దృక్పథంతో ఏర్పాటు చేసే కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కస్తూర్బా విద్యార్థినులకు బెడ్స్ ఇచ్చిన లైన్స్ క్లబ్ సభ్యులను కలెక్టర్ అభినందించారు. తర్వాత జరిగిన కార్యక్రమంలో రూ.7 లక్షల 50 వేలతో తెచ్చిన అధునాతన అంబులెన్సు వాహనాన్ని ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి, ఎస్పీ యోగేష్ గౌతమ్‌లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ఎన్. లింగయ్య , కార్యక్రమ ముఖ్య సమన్వయకర్త కుంభం శివకుమార్ రెడ్డి, బాలాజీ గోల్డ్ మేనేజింగ్ డైరెక్టర్ బబితా సాకేత్ బట్టడ్, లయన్స్ క్లబ్ డిస్టిక్ ఫస్ట్ గవర్నర్ సురేష్ జగ్గనానీ, ఎంపీ చారి రమేష్ చంద్రబాబు, శక్తి పీఠం వ్యవస్థపకులు డాక్టర్ శాంతానంద్ స్వామి, లయన్స్ క్లబ్ పట్టణ అధ్యక్షులు జీ.ఆర్.రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వంట గ్యాస్ ధరలను తగ్గించాలని..

ఖాళీ సిలిండర్లతో నిరసన



నవతెలంగాణ - నారాయణపేట

పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలను తగ్గించాలని సీపీఐ (ఎం ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ ఆధ్వర్యంలో గురువారం ఖాళీ సిలిండర్లతో నాయకులు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి సీపీఐ (ఎం ఎల్) మాస్ లైన్ మండల కార్యదర్శి బీ.నరసింహ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తలుగా పార్టీ డివిజన్ కార్యదర్శి కె.కాశీనాథ్, పీఓడబ్ల్యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి జయలక్ష్మి మాట్లాడుతూ ఇతర దేశాల్లో పెట్రోల్, డీజిల్ వంట గ్యాస్ ధరలు తగ్గిస్తున్నా.. మన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోటీ పడుతూ ధరలు పెంచుతున్నాయని విమర్శించారు. ఒకపక్క చిన్నసన్న కారు రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక అకాల వర్షాల వల్ల అనేక ఇబ్బందులు పడుతూ ఉంటే ప్రభుత్వాలు తమకేమి సంబంధం లేనట్టుగా వ్యవహరిస్తున్నాయని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు మర్చిపోయి సామాన్యుల నెత్తిన భారం మోపుతున్నాయన్నారు. ప్రపంచంలో అన్ని దేశాలలో క్రూడాయిల్ ధరలు తగ్గి చమురు ధరలు తగ్గిస్తుంటే మన దేశంలో మాత్రం పెంచుతున్నారన్నారు. పెట్రోల్, డీజిల్‌ధరలు పెంచడంతో రవాణా ఖర్చులు, నిత్యావసర వస్తువుల మీద భారం పడుతు ందాని అన్నారు. పెంచిన వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో (ఎంఎల్) మాస్‌లైన్ నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - దామరగిద్ద

పెంచిన వంటగ్యాస్ ధరలను తగ్గించాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ నాయకులు డిమాండ్ చేశారు. సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గురువారం బీజేపీ కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేస్తూ దామరగిద్ద మండల కేంద్రంలో సంత బజార్‌లో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ నాయకులు మాట్లాడుతూ పేదలని కొట్టి పెద్దోళ్లకు దోచిపెట్టే విధానాన్ని బీజేపీ విడనాడాలన్నారు. పెంచిన పెట్రోల్, డీజిల్ , నిత్యావసర వస్తువుల ధరలను పెంచి పేదలకు, బడుగు వర్గాల ప్రజలకు పెను భారం మోపడాన్ని సీపీఐ (ఎంఎల్)మాస్‌లైన్ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ నాయకులు పెద్దింటి రామకృష్ణ, ఏఐకేఎస్ జిల్లా నాయకులు తాయప్ప, పీవైఎల్ జిల్లా సహాయ కార్యదర్శి పీ. మధు, పీడీఎస్‌యూ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు టీ.మహేష్ , పీవైఎల్ నాయకులు ఎం. రాజు, తాయప్ప, భాస్కర్, లడ్డి రాజు, కృష్ణ, రాజ్ కుమార్, అంజి, శ్యామ్ కర్రెప్ప,మానిక్యప్ప,వసంతమ్మ,బుగ్గమ్మ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ - మక్తల్

వంట గ్యాస్ ,చమురు ధరలను పెంచి దేశ ప్రజలను ప్రధాని మోడీ వంచించారని, పేదలపై పన్నులు పెంచుతు సంపన్నులకు రాయితీలు ఇస్తు నరేంద్ర మోడీ నయా వంచన పాలనచేస్తున్నాడని పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షులు శారద విమర్శంచారు. గురువారం మక్తల్ మండల కేంద్రంలో ప్రభుత్వం పెంచిన చమురు ధరలు, వంట గ్యాస్ ధరలకు నిరసనగా తహసీల్దార్ కార్యాలయం ఎదుట పీఓడబ్ల్యూ , పీవైఎల్ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు శారద మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ 11 ఏళ్లుగా సంపన్నులైనా కార్పొరేట్ల కొమ్ముకాస్తు పేదలపై ధరలు, పన్నులు పెంచి వెన్ను విరుస్తున్నారన్నారు. ప్రపంచవ్యాప్తంగా చమురు, క్రూడాయిల్ రేట్లు తగ్గిన ఇక్కడ పెట్టుబడిదారులకు వత్తాసు పలుకుతూ పెట్రోల్, వంట గ్యాస్ ధరలు పెంచడం సిగ్గు చేటని అన్నారు. మతం మత్తులో దేశ ప్రజలను ముంచి తుగ్లక్‌ను మించిన మతి లేని పరిపాలన చేస్తున్నారన్నారు. ప్రజల మస్తిష్కాన్ని పక్కదోవపట్టిస్తు దేశాన్ని సర్వనాశనం చేస్తున్నారన్నారు. ధరలు, నిరుద్యోగం, ఆకలి, పేదరికం, ద్రవ్యోల్బణం లాంటి సమస్యలను పట్టించుకోకుండా, పరిష్కరించకుండా "మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్టు" ఇట్లా ప్రజలపై మరింత భారం వేయడం శోచనీయం అన్నారు. కేంద్రం పేదల పొట్టకొట్టడం తప్ప పేదలను ఆదుకున్నది లేదని అన్నారు. కోటీశ్వరులకు మేలు చేసేందుకే చమురు, వంట గ్యాస్ ధరలను పెంచి తమ నైజం చాటుకున్నారన్నారు . ఇప్పటికైనా ప్రధాని మోడీ పెంచిన ధరలను తాగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పీఓడబ్ల్యూ, పీవైఎల్ నాయకులు మహాదేవి, రాములమ్మ , బోయ నరసమ్మమల్లేష్, గోపాల్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



నిత్యావసర సరుకులు అందించాలి : పీఓడబ్ల్యూ

నవతెలంగాణ - ధన్వాడ

అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ షాపుల ద్వారా పన్నెండు రకాల నిత్యావసర సరుకులు సరఫరా చేయాల పీఓడబ్ల్యూ జిల్లా నాయకురాలు పార్వతమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం ఇస్తున్న రేషన్ బియ్యం తోపాటు నిత్యావసర వస్తువులు అయిన పప్పు, ఉప్పు, నూనె లాంటివి పన్నెండు రకాలు రేషన్ షాపుల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలనీ, కేంద్రప్రభుత్వం పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించాలనీ, పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించాలని ధన్వాడ మండల తహసీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమం లో టీయూసీఐ జిల్లా ఉపాధ్యక్షులు బోయిన్ పల్లి రాము, వ్యవ సాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జీ. వెంకట్రాములు, పీ వై ఎల్ జిల్లా నాయకులు నర్సిములు, పీ డీ ఎస్ యూ జిల్లా నాయకులు మహేష్, పీ ఓ డబ్ల్యూ జిల్లా నాయకులు సాభమ్మ, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ 5
జోగులాంబ-గద్వాల
శుక్రవారం | ఏప్రిల్ 11, 2025 | www.navatelangana.com

యాసంగి వరి కోతలు షురూ

- ప్రభుత్వ అలసత్వంతో అన్నదాతకు నష్టం
- మిల్లర్లు, వ్యాపారులు చెప్పిందే రేటు
- ఎండిన పంటలతో రైతున్నలు కుదేలు
- కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని వేడుకోలు

నవ తెలంగాణ - రాజోలి

అల్లంపూర్ నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో యాసంగి వరి కోతలు ప్రారంభమయ్యాయి .తుంగభద్ర నది నుంచి నీటిని ఎగమతి చేసే తుమ్మిళ్ల ఎత్తిపోతల లిఫ్టు సరైన సమయంలో నీటిని అందించడంలో విఫలం కాగా నియోజకవర్గంలోని ప్రజా ప్రతినిధుల ద్వారా కొంత పరిమితుల్లో సరైన సమయానికి వచ్చిన నీటితోనే ఈ సారి రైతులు యాసంగి పంటను సాగు చేశారు. మార్కెట్లలో మద్దతు ధర కరువైంది. ఓవైపు వరి కోతలు జోరుగా సాగుతుండగా ఇంకా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు మాత్రం ఏర్పాటు చేయకపోవడంతో మిల్లర్లు దళారులు చెప్పిన రేటే ఫైనల్ అవుతుంది. ప్రభుత్వం వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.

అంతంత మాత్రమే గిరాకీలు..



వానకాలం వరిసాగుతో పోల్చుకుంటే యాసంగి సీజన్లో వరిసాగు క్షేత్రస్థాయిలో తగ్గాయి. వర్షాకాలంలో వర్షాలు కురవడంతో నదులు, కాలువలు వాగుల వెంబడి ఉన్న రైతులు వరిసాగు చేసేవారు. ప్రస్తుత యాసంగి సీజన్లో వరిసాగు చేసేందుకు సరైన పరిమితిలో నీరు లభించకపోవడంతో వరిసాగు పెద్దమొత్తంలో తగ్గింది.

– వలి, హార్వెస్టర్ యజమాని.

వరిధాన్యాన్ని కొనుగోలు చేయండి..



మాది వ్యవసాయాధారిత కుటుంబం. తనకున్న రెండు ఎకరాలలో వరి సాగుచేసి రాసి పోశా. ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందనే నమ్మకంతో వరి సాగు చేశా. ప్రభుత్వం కొనకపోతే దళా రులు ఎంతకు అడిగితే అంతకు ఇవ్వా లసి వస్తుంది. దీంతో సాగుకు పెట్టిన పెట్టుబడి సైతం వచ్చే పరిస్థితి లేదు. ప్రభుత్వమే వరి ధాన్యాన్ని కొను గోలు చేయాలి.

– మహేష్ ,రైతు

త్వరలో కొనుగోలు కేంద్రాల ఏర్పాటు..

రైతులెవరు తమ ధాన్యాన్ని తక్కువ ధరలకి విక్రయించవద్దు. త్వరలో ప్రభుత్వ ఆదేశాల మేరకు వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తాం. ధాన్యాన్ని మద్దతు ధరకే కొనుగోలు చేసే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుంది.

, వ్యవసాయ అధికారి రాజోలి.



వంటగ్యాస్ ధరలను తగ్గించాలి : సీపీఐ(ఎం)



అయిజ రూరల్‌లో..



ధరూర్‌లో..

నవతెలంగాణ - అయిజ రూరల్

కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలకు వ్యతిరేకంగా బుధవారం ఐజ మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ చౌరస్తాలో గ్యాస్ సిలిండర్ లతో నిరసన వ్యక్తం చేశారు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ మార్కెట్ లో ముడి చమురు ధరలు 2024 నుంచి తగ్గాయని ఇటీవలి కాలంలో అవి మరింత తగ్గాయని కానీ కేంద్ర ప్రభుత్వం ఒకేసారి సిలిండర్ పై 50 రూపాయలను పెంచుతూ ఉత్తర్వులు జారీ చేయడం దేనికి సంకేతమని ప్రశ్నించారు ప్రభుత్వ నిర్ణయం వల్ల సబ్సిడీ సబ్సిడీయేతర వినియోగదారులపై తీవ్ర ప్రభావం పడనున్నదని ఆవేదన వ్యక్తం చేశారు పెరిగే గ్యాస్ ధరల ప్రభావం మిగతా నిత్యవసర వస్తు ధరల పై కూడా పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక సంక్షోభ భయంతో ప్రజలు అల్లాడుతుంటే ఉపాధి పెంచి ధరలను తగ్గించాల్సింది పోయి,కేంద్రం గ్యాస్ ధరలను పెంచి ప్రజలపై భారాలను వేస్తున్నదని విమర్శించారు ఇప్పటికే ప్రజలకు ఉపాధి లేక ఆదాయం లేక నిత్యవసర వస్తువుల ధరల పెరుగుదలతో ఇబ్బందులు పడుతు వారి కొనుగోలు శక్తి క్షీణించిందని ధరలు పెంచుకుంటూ పోతే వారు జీవనం ఎలా సాధ్యమని ప్రశ్నించారు కేంద్ర ప్రభుత్వం పెట్టుబడుదారులకు లక్షల కోట్లు రుణాలు రాయితీలుగా ఇచ్చి ఆ భారాన్ని పేద ప్రజలపై మోపుతున్నదని విమర్శించారు పెరిగిన గ్యాస్ ధరల వల్ల మహిళలపై తీవ్ర ప్రభావం పడుతుందని నారి శక్తి గురించి బీరాలు పలికే కేంద్ర పెద్దలు మహిళల గోడు కనిపించడం లేదా అని ప్రశ్నించారు జోగులాంబ గద్వాల జిల్లాలో ప్రస్తుతం సిలిండర్ ధర రూ.875 గా ఉందని రోజుకు సుమారు 1038 సిలిండర్ లను గృహ వినియోగదారులు వినియోగిస్తున్నారని దీనివల్ల నెలకు జిల్లా ప్రజలపై అదనంగా రూ.1557000 భారం పడుతుందని కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా జిల్లా ప్రజలు కూడా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో వెంకటపురం గ్రామ శాఖ కార్యదర్శి బాబు సభ్యులు పెద్దమౌలాలి, లక్ష్మన్న, సుధాకర్, శాంతిరాజు, చిన్న మౌలాలి, పెద్దయ్య, పురుషోత్తం, దేవకుమార్, బొజ్జన్న, దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - ధరూర్

కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేకమైన గ్యాస్ ధర పెంపు నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యుడు ఉప్పేర్ నరసింహ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలకు వ్యతిరేకంగా గురువారం ధరూర్ మండల కేంద్రంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో చమురు ధరలు తగ్గితే ఏ దేశంలోనైనా గ్యాస్, పెట్రోల్ , డీజిల్ ధరలు తగ్గుతాయని, భారతదేశంలో అందుకు భిన్నంగా ధరలను పెంచుతున్నారని విమర్శించారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగితే ప్రజల ఆదాయం దాని ద్వారా ప్రజల కొనుగోలు శక్తి తగ్గుతుందని, అంతిమంగా వస్తు సేవలకు గిరాకీలు పడిపోయి వస్తు సేవలను ఎవరూ కొనుగోలు చేయరని చివరకు ఆర్థిక మాంద్యం తాండవిస్తుందని అన్నారు.ఇది దేశ భవిష్యత్తుకే ప్రమాదకరమని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రజల ఉపాధిని, ఆదాయాన్ని పెంచాల్సిన ప్రభుత్వం ఇష్టా రీతిలో వంట గ్యాస్ తదితర నిత్యావసర వస్తువుల ధరలను పెంచుకుంటూ పోతే వృద్ధిరేటు ఎలా సాధ్యమని ప్రశ్నించారు. లబ్ధిదారుల ఖాతాలలో వేసే గ్యాస్ సబ్సిడీని పూర్తిగా తగ్గించారని, ప్రజలు ఐక్యంగా ఉద్యమించకపోతే సబ్సిడీని రద్దు చేసే అవకాశం ఉందని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడీ తెచ్చే ప్రయత్నం చేయాలని అన్నారు. ఇప్పటికే ధరూరు మండలంలోని ఏజెన్సీలు నిబంధనలకు విరుద్ధంగా మండల కేంద్రం నుంచి గ్రామాలకు గ్యాస్‌ను సరఫరా చేస్తే కనీసం సిలిండర్‌పై అదనంగా రూ. 100లు వసూలు చేస్తున్నారని, ఇంకా ధరలు పెంచుకుంటూ పోతే ప్రజలు ఏ విధంగా గ్యాస్‌ను కొనుగోలు చేస్తారని ప్రశ్నించారు. పెరిగిన గ్యాస్ ధర ల వల్ల జోగులాంబ గద్వాల జిల్లా ప్రజలపై సంవత్సరానికి అధనపు భారం పడుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే తన నిర్ణయాన్ని ఉపసంహరించుకొవాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో ధరూర్ మండల సీపీఐ(ఎం) నాయకులు దేవదాస్ , మేకల నరసింహులు, మోష , రాముడు , ప్రవీణ్, నరసింహ,వినయ్ , ఆంజనేయులు , తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

బంద్ సంపూర్ణం



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

కాంట్రాక్ట్ సహాయ ఆచార్యుల సమస్యల పరిష్కారం కోసం బుధవారం హైహార్ ఎడ్యుకేషన్‌లో వినతి పత్రం ఇచ్చి సామరస్య సమస్యల పరిష్కారం నివృత్తికి తలపెట్టిన కార్యక్రమంలో కాంట్రాక్టు అధ్యా పకులనందరిని అరెస్టు చేసి వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. మహిళా అధ్యాపకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఇది మానవీయ చర్య కాదని ఖండిస్తూ 12 విశ్వవిద్యాలయాల కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ జేఏసీ ఆధ్వర్యంలో బంద్‌కు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పీజీ సెంటర్ గద్వాలలో గురువారం బంద్ సంపూర్ణగా కొన సా గింది. మద్దతుగా పార్ట్ టైం అధ్యాపకులు ,నాన్ టీచింగ్ సిబ్బంది, అధ్యాపకులు కాంట్రాక్టు అధ్యా పకులు ఈ కార్యక్రమంలో పాల్గొని సంపూర్ణ బంద్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీవో నెంబర్ 21 వల్ల కాంటాక్ట్, పార్ట్ టైం అధ్యాపకుల జీవితాలు అగమ్యగోచరముగా ఉండటంవల్ల జీవోను వెంటనే రద్దు చేయాలని రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు పీజీ సెంటర్ గద్వాలలో బంద్ పాటించారు. గతంలో జూనియర్ కాలేజీ లెక్చరర్స్‌ను, డిగ్రీ కాలేజీ లెక్చరర్స్‌ను, పాలిటెక్నిక్ కాలేజీలలో పనిచేసే కాం ట్రాక్టు లెక్చరర్‌లను క్రమబద్ధీకరించినట్లే యూని వర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయా లని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 12 యూని వర్సిటీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులకి రెగ్యులరైజేషన్ ఆలస్యమైతే బేసిక్ హెచ్‌ఆర్‌ఏ, డీఏ, మూడుశాతం సంవత్సర ఇంక్రిమెంట్స్‌లతో కూడిన ఉద్యోగ భద్రత కల్పించాలని రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు యూనివర్సిటీ పీజీ సెంటర్ గద్వాల (పాలమూరు యూనివర్సిటీ) వద్ద అధ్యాపకులు తరగతులు బహిష్కరించి, నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ యునివర్సిటీ అధ్యాపకులు డాక్టర్ మంగళగిరి శ్రీనివాసులు, డాక్టర్ మహేందర్, డాక్టర్ గోపినాథ్ రాథోడ్ , వంగూరి గణేష్ , పార్ట్ టైం లెక్చరర్స్, నాన్ టీచింగ్ స్టాఫ్ , విద్యార్థులు మద్దతు ప్రకటించి ప్రశాంతంగా బంద్ పాటించారు.

రజతోత్సవ సభను విజయవంతం చేద్దాం

- కేటీదొడ్డి మండల బీఆర్ఎస్ నాయకుడు శాల నరసింహులు



నవతెలంగాణ - ధరూర్

వరంగల్‌లో ఈ నెల 27న పెద్ద ఎత్తున జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని కేటీదొడ్డి మండల బీఆర్ఎస్ నాయకుడు శాల నరసింహులు కోరారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేటీదొడ్డి మండలంలో చుట్టూ పక్కల ఉన్న గ్రామల నుంచి వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. రజతోత్సవ సభ విజయవంతం కోసం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశాలతో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో జరిగే రజతోత్సవాన్ని జయప్రదం చేసి తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలని కోరారు.

ఉపాధి హామీ పథకం..
పూర్తి సమాచారం అందుబాటులో ఉండాలి

- కలెక్టర్ బీ. ఎం సంతోష్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టే పనులకు సంబంధించిన పూర్తి వివరాలు, రిజిస్టర్లు అందుబాటులో ఉంచాలని కలెక్టర్ జిల్లా కలెక్టర్ బీ.ఎం. సంతోష్ అధికారులను ఆదేశి ంచారు. గురువారం ఐడీఓసీ సమావేశ హాల్‌లో ఉపాధి హామీ పథకం కింద చేపట్టే పనులపై గద్వాల్ నియోజకవర్గ అధికారుల కోసం నిర్వహించిన జిల్లా స్థాయి ఒకరోజు అవగాహన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో ఉపాధి హామీ పనులను పకడ్బందీగా నిర్వహించాలని అధికా రులను ఆదేశించారు. ఆర్థిక సంవత్సరం ప్రారం భంలో ఉన్నామని ఉపాధి హామీ పథకం పనులు పెద్దఎత్తున చేపట్టేందుకు కూలీలను మొబలైజ్ చేయాలని, వందరోజుల పని దినాలు కల్పించాలని సూచించారు. ప్రతి పనికి సంబంధించిన అన్ని రిజిస్ట్రర్లు, ప్రాథమిక రికార్డులు పూర్తిగా ఖచ్చితంగా ఉండాలన్నారు. గత మూడు సంవత్సరాల పనుల వివరాలు సంవత్సరాల వారీగా, ప్రతి పని పూర్తం యిందా లేదా పెండింగ్‌లో ఉందా అనే వివరాలు పంచాయతీ కార్యదర్శి దగ్గర ఉండాలన్నారు. ప్రతి పనికి సంబంధించిన అంచనాలు సక్రమంగా రూపొందించబడాలని, వాటిపై పంచాయతీ కార్యదర్శులకు పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. చేపట్టే పనులు కేవలం ఉపాధి కల్పించడమే కాక, ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలన్నారు. తోటలు, చెరువులు, నీటి నిల్వలు, రోడ్లు వంటి పనులకు ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. కూలి రేటు రూ.300 నుంచి రూ.307లకు పెంచినట్లు తెలిపారు. డిమాండ్‌కు తగినట్లు పనులు జరిగేలా కార్యాచరణ తయారు చేయాలన్నారు. ఉపాధి హామీ పథకం క్రింద నిర్వహించే ఏడు రిజిస్టర్ లను కచ్చితంగా తమ వద్ద ఉంచుకోవాలని, ఈనెల 20వ తేదీ నుండి క్షేత్రస్థాయిలో పర్యటించినపుడు అట్టి రిజిస్టర్లను పరిశీలించడం జరుగుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. రిజిస్టర్ల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇందిరమ్మ ఇళ్ల దర ఖాస్తుల పరిశీలన పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని, అర్హులైన వారికి మాత్రమే ఎంపిక చేయాలని అన్నారు. లబ్ధిదారుల ఎంపికలో అవక తవకలు జరిగినట్లయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనధికార లేఔట్ల క్రమబద్ధీకరణకు ఈ నెల 30 వరకు అవకాశం ఉన్నందున ఎక్కువ దరఖాస్తులను పరిష్కరించే విధంగా చర్య చేపట్టి దరఖాస్తులను పరిష్కరించాలన్నారు. ప్రజలకు వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా అధికా రులు తగిన చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి గ్రామ ంలో నీటి వనరుల స్థితిని సమీక్షించి, అవసరమైతే బోర్లు, ట్యాంకర్లు, ఇతర ప్రత్యామ్నాయ ఏర్పాట్ల ద్వారా తాగునీరు నిరంతరంగా అందించాలన్నారు. బోర్లు, మోటార్లు అన్ని పనిచేసే విధంగా అవసరమైన రిపేర్లు వెంటనే చేపట్టాలని అన్నారు. రాజీవ్ యువ వికాసం కార్యక్రమాన్ని యువత అభి వృద్ధికి ప్రభావవంతంగా అమలు చేయాలని అధికా రులకు ఆదేశించారు. ఈ పథకం కింద ఏప్రిల్ 14 వరకు దరఖాస్తులను స్వీకరించాలని ఈ సందర్భంగా సూచించారు. జిల్లాలోని గట్టు, కేటుదొడ్డి, మల్దకల్ మండలాల్లో బాల్య వివాహాల సమస్యలు ఎక్కువగా వస్తు న్నందున, ఇలాంటి సమస్యలను పరిష్కరించేందుకు గ్రామ కార్యదర్శులు ప్రజలకు అవగాహన కల్పించి నిర్మూలన చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమా వేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, ఇంచార్జ్ డీపీఓ నాగేంద్రం, ఎంపీడీఓలు, ఎంపీఓలు, ఏపీఓ లు, పంచాయితీ సెక్రటరీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, తదితర అధికారులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్షం

- కిశోర బాలికలు, గర్భిణులకు రక్తహీనత, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన
- పిల్లలకు తల్లిపాలు అమృతం
- అంగన్‌వాడీ టీచర్లు



నవతెలంగాణ - మల్దకల్

మండలంలోని సద్దలోనిపల్లి గ్రామంలో 1వ/ 2వ అంగన్‌వాడీ కేంద్రాలలో గురువారం గర్భిణులు, కిషోర్ బాలికలకు రక్తహీనతపై అవగాహన కల్పించారు. రోజువారి ఆహార పదార్థాలు గుడ్లు, పండ్లు , మాంసం వంటివి తీసుకోవాలని అన్నారు. ఆడవాళ్లకు 11 పాయింట్లు రక్తం ఉంటేనే మనం శక్తితో అన్ని పనులు చేసుకోగలరని అన్నారు. ఆరోగ్య పరిరక్షణకు ప్రతి ఒకరూ మన చుట్టూ పక్కల పరిసరాలు పరిశుభ్రతపై జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలని, జాగ్రత్తగా చేతులు, కాళ్లు సబ్బు తో కడుక్కోవాలన్నారు. శిశువులకు తల్లిపాలు అమృతం అని, తల్లి పాలకు మించిన మరి ఒకటి ఉండదని, తల్లులు పిల్లలకు తల్లిపాలు పట్టించడం మీ...బాధ్యత అని చెప్పారు. ఈ కార్యక్రమంలో అంగనవాడీ టీచర్లు వెంకటేశ్వరమ్మ, సువర్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.

' సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి'



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

నీటిపారుదల శాఖ సీఈ గురువారం గద్వాల ఎస్ఈ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా సీఈ సత్యనారాయణ రెడ్డిని గద్వాల జిల్లా టీఎన్జీవో సంఘం, ఇరిగేషన్ ఉద్యోగస్తులు కలిసి మర్యాదపూర్వకంగా శాలువా పూలమాలతో సన్మానించారు. అనంతరం ఉద్యోగ సమస్యలు పై ప్రమోషన్లు, కారుణ్య నియామకాల ప్రక్రియ, సూపర్డెంట్ ప్రమోషన్ విషయంలో ఖచ్చితంగా రోల్ ఆఫ్ రిజర్వేషన్‌ని పాటించాలని కోరారు. గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి జల సౌదా విషయంలో సానుకూలంగా స్పందించారని ఈ విషయాన్ని సీఈకి వివరించారు. అలాగే గద్వాలలో జల సౌదా బిల్డింగ్ కొరకు చీఫ్ ఇంజనీర్ కి అలాగే పర్యవేక్షక ఇంజనీర్ కోరారు, ఈ విషయంపై సీఈ, ఎస్ఈ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాగార్జున గౌడ్, జిల్లా కార్యదర్శి బీజాపూర్ ఆనంద్, రాష్ట్ర సెక్రెటరీ ఎంఎల్ ఎన్ భీమన్న, టీఎన్జీవో జిల్లా కోశాధికారి విష్ణు, సిపిఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా కోశాధికారి వనవాడ రమేష్ కుమార్, స్పోర్ట్స్ సెక్రెటరీ జగన్, మహిళా సెక్రెటరీ అర్పిత, మహిళ జిల్లా మహిళా కార్యదర్శి బద్రునిసా బేగం, సుధారాణి, బైరెడ్డి సుధాకర్, సోలమాన్‌రాజు, లింగేశ్వర బాబు, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదలకు సేవ చేయడమే అనిల్ రెడ్డి లక్ష్యం

- కాంగ్రెస్ మండల నాయకులు

నవతెలంగాణ - ఊరుకొండ

ఆపదలో ఉన్న ఎంతోమంది బడుగు, బలహీన వర్గాల పేద ప్రజలకు స్వచ్ఛందంగా తనవంతు సహాయ సహకారాలు అందిస్తున్న జగినాలపల్లి మాజీ సర్పంచ్, జననేత తలసాని అనిల్ రెడ్డి సమాజానికి సేవ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని కాంగ్రెస్ మండల నాయకులు వెంకటయ్య, తారకేష్, షఫీ, శివలు అన్నారు. గురువారం ఊరుకొండ మండల పరిధిలోని రేవల్లి గ్రామానికి చెందిన సూరయ్య(50) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నేత, జననేత, జకినాలపల్లి మాజీ సర్పంచ్ అనిల్ రెడ్డి వారి ఆత్మకు శాంతి చేకూరాలని సంతాపం తెలిపి తక్షణ సహాయం కింద రూ. 5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



స్వాతంత్ర్యోద్యమ ధ్రువతార విమల రణదివే : సీఐటీయూ



నవతెలంగాణ - జోగులంబ గద్వాల

స్వాతంత్ర్యోద్యమంలో వీరోచిత పోరాటం చేసిన ధ్రువతార విమల రణదివే అని ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు పద్మ, సునీత అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని స్థానిక కృష్ణ వేణి చౌరస్తాలో ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధురాలు సీఐటీయూ మాజీ అఖిల భారత కార్యదర్శి విమల రణదివే 110వ జయంతి సందర్భంగా ఆమె చిత్ర పటానికి పులమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహారాష్ట్రలోని మధ్య తరగతి కుటుంబంలో జన్మించిన విమల రణదివే చిన్నప్పటి నుండే అభ్యుదయ భావాలతో దేశ స్వాతంత్ర్యోద్యమంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. సహాయ నిరాకరణ , క్విట్ ఇండియా ఉద్య మాలలో క్రియాశీలకంగా పాల్గొని మహిళా లోకానికి ఆదర్శంగా నిలిచారని అన్నారు. జైళ్లలో మహిళలకు అందుతున్న సౌకర్యాలపై నిరాహార దీక్ష చేసి వారి హక్కులను కాపాడారని అన్నారు. జైళ్లలో ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నప్పట్టికి, అధికార యంత్రాంగం క్షమాభిక్ష కోరుకోమని చెప్పిన వినని ధీర వనిత విమల అని ఆమె సేవలను కొనియాడారు. అంగన్‌వాడీ, టి తోటల సంఘం వంటి అనేక సీఐటీయూ అనుబంధ సంఘాల నిర్మాణంలో ముఖ్య పాత్ర పోషించారని అన్నారు. 1987లో సీఐటీయూ ప్రధాన కార్యదర్శిగా పని చేసి అన్ని కార్మిక సంఘాలను విధానాల ప్రాతిపదికగా ఐక్యంగా ఉంచి దేశంలో కార్మిక వర్గ ఉద్యమాలకు బలమైన పునాధులు వేశారన్నారు. పాఠశాల ఉపాధ్యాయురాలు కవయిత్రి రంగ స్థల నటిగా బహుముఖ ప్రతిభావంతురాలైన విమల రణదివే వ్యక్తిగత ప్రయోజనాల కంటే సమాజ మార్పే ముఖ్యమని భావించి కార్మికవర్గ దృక్పథంతో కార్మిక వర్గానికి అండగా రాజీలేని పోరాటాలు చేశారని అన్నారు. శ్రామిక మహిళా కన్వీనర్‌గా కూడా పని చేసిన విమల మహిళా కార్మికులకు సమాన కూలి ఇవ్వాలని, పని ప్రదేశాలలో మహిళలకు కనీస సౌకర్యాలు కల్పించాలని, వేధింపులకు వ్యతిరేకంగా మహిళలకు అండగా నిరంతరం పోరాటాలు చేశారని అన్నారు. ఉద్యమాలలో ఎన్ని ఇబ్బందులు వచ్చిన నిర్బంధాలు ఆటంకాలు ఎదురైనా చివరి శ్వాస వరకు కార్మిక వర్గానికి తన జీవితాన్ని అంకితం చేసిన విమల రణదివే స్ఫూర్తితో విదేశీ పాలకులకు వ్యతిరేకంగా ఉద్యమిస్తే ప్రస్తుతం స్వదేశంలో కార్మిక హక్కులను కాలరాస్తూ చేసిన కార్మిక చట్టాల సవరణకు వ్యతిరేకంగా జరిగే పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ, జ్యోతి, శ్వేత, నాగ వేణి, మహేశ్వరి, సునీత, హేమలత, అనిత తదితరులు పాల్గొన్నారు.

ర్యాలంపాడు రిజర్వాయర్ లీకేజీలను పరిశీలించిన పూణే బృందం



నవతెలంగాణ - ధరూర్

మండలంలోని ర్యాలంపాడు గ్రామంలో రిజర్వాయర్ గత ప్రభుత్వ హయాంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన నెట్టెంపాడు ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన ర్యాలంపాడు రిజర్వాయర్ లీకేజీలను పూణే లోని సెంటర్ వాటర్ పవర్ రిసెర్చ్ స్టేషన్ కు చెందిన ఐదు మంది సైంటిస్టులు గురువారం సందర్శించారు. పూణె కమిటీ బృందానికి చెందిన సైంటిస్ట్ సంజీవ్ భరేల్, సునీల్ పిళ్లై, నర్సయ్య, మందిరా ముస్కుదా, తనుశ్రీ సమంత ఇరిగేషన్ అధికారులతో పరిశీలించారు. ఈ కమిటీ సభ్యులు దేశంలో నిర్మాణం అవుతున్న ప్రాజెక్టులు, వరదల నియంత్రణ, హైడ్రాలిక్ నిర్మాణాలు, నౌకాశ్రయాలు, వంతెనల నిర్మాణాలు, భౌతికశాస్త్రం, గణిత నమూనాల అధ్యయనాలలో సేవలు అందించే వారు కావడంతో వారి సూచనలను తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులు నిర్ణయించారు. ఈ నిపుణుల కమిటీ గతంలో ఇచ్చిన నివేదికకు ఓకే చెబితే వెంటనే ఆర్థిక శాఖ ఆమోదం తెలిపే అవకాశం ఉంది. నిపుణులు ఆ నివేదికలో మార్పులు, చేర్పులతో సూచనలు చేస్తే మరింత ఆలస్యం అయ్యే అవకాశం ఉంది. వారి వెంట నెట్టెంపాడు ఈ.ఈ రహీముద్దీన్, ఆయకట్టు రైతులు తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
6
ఉమ్మడి మహబూబ్‌నగర్
శుక్రవారం | ఏప్రిల్ 11.2025 | www.navatelangana.com

200 సంవత్సరాలుగా అక్కడే బొందలు పెడుతున్నాం

- అడ్డగించి బెదిరించిన వారిపై చర్యలు తీసుకోవాలి: గ్రామస్తులు

నవతెలంగాణ- నవాబుపేట

200 సంవత్సరాలుగా చనిపోయిన వారిని బొందలు 45వ సర్వే నెంబర్ లోనే బొందలు పెడుతున్నాం అని గ్రామస్తులు పెద్దమోని ముకుందం అన్నారు 45వ సర్వే నెంబర్లో తనకు తెలివి వచ్చిన నాటి నుంచి చనిపోయిన వారిని అక్కడే బొందలు పెడుతున్నామని గత పెద్దలు కూడా అక్కడే బొందలు పెడుతున్నామని చెప్పారు అని అందులో భాగంగానే తన భార్య పెద్దమోని వెంకటమ్మ చనిపోవడంతో బొంద తవ్వడానికి వెళ్లిన వారిపై అదే గ్రామానికి చెందిన చెన్నమ్మ, సంతోష ,సేనాపతి ముగ్గురు నానా బూతులు తిడుతూ భయభ్రాంతులకు గురిచేసి దాడులు చేయడానికి సిద్ధమయ్యారు అని పోలీసులను ఆశ్రయించాడు పెద్దమని ముకుందం .ఈ సందర్భంగా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ముకుందం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విక్రం తెలిపారు.

"భారత్ గౌరవ్ టూరిస్ట్ రైలు" గొప్ప అవకాశం

- భారత్ గౌరవ టూరిస్ట్ రైలు ద్వారా ఆకర్షణీయమైన ప్యాకేజీలు : డిఎస్జిపి కిషోర్, జాయింట్ జనరల్ మేనేజర్, టూరిజం, ఐఆర్‌సీటీసీ

నవతెలంగాణ -వనపర్తి

దేశీయ పర్యాటకాన్ని ప్రోత్సహించడం, ముఖ్యంగా సాంస్కృతిక, వారసత్వ పర్యాటకాన్ని ప్రోత్సహించడమే లక్ష్యంగా భారత రైల్వేస్ ద్వారా "భారత్ గౌరవ్ టూరిస్ట్ రైలు" విధానాన్ని ప్రారంభించి, ఆకర్షణీయమైన ప్యాకేజీలు అందిస్తోందని ఐ.ఆర్.సి.టి.సి టూరిజం జాయింట్ జనరల్ మేనేజర్, డిఎస్జిపి కిషోర్ నేడొక ప్రకటనలో తెలిపారు. ఈ రైలు ద్వారా, దేశంలోని వివిధ దర్శనీయ ప్రాంతాలకు పర్యటనలు చేసేందుకు రైల్వే శాఖ అవకాశం కల్పిస్తోందని తెలియజేశారు. భారత్ గౌరవ్ టూరిస్ట్ రైలు ద్వారా పూర్తి AC రైలు, AC I, AC II ,AC III టైర్ కోచ్‌లతో సౌకర్యవంతమైన ప్రయాణాన్ని రైల్వే అందిస్తోందని, అంతేకాకుండా, ప్రత్యేకమైన రెండు రైలు రెస్టారెంట్లు, షవర్ క్యూబికల్స్ ఉన్న వాష్‌రూమ్‌లతో కూడిన కోచ్‌లు, ప్రతి క్యాబిన్‌లో ఎలక్ట్రానిక్ సేఫ్‌లు, ఫుట్ మసాజర్లు, ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, %జజుఎ% కెమెరాలు మొదలైనవి ఉన్నాయన్నారు. దేశంలోని పలు ప్రధాన పుణ్యక్షేత్రాలు, సందర్శనీయ ప్రదేశాలైన కాశీ, ప్రయాగ, గయ, అయోధ్య, పూరీ, హరిద్వార్, రిషికేష్, కోణార్క్, అరుణాచలం, మధురై, కన్యాకుమారి, త్రివేండ్రం తంజావూరు, మహాకాళేశ్వర్, ఓంకారేశ్వర్, ఎల్లోరా, నాగపూర్ సహా పలు ప్రాంతాలు సందర్శించవచ్చని తెలిపారు. భారత్ గౌరవ్ టూరిస్ట్ రైలు ద్వారా, వివిధ పర్యాటక ప్యాకేజీలు అందుబాటులో ఉన్నాయన్నారు. అందులో రైలు జర్నీతో పాటు, బస్ జర్నీ, హోటల్, మీల్స్, సైట్ సీయింగ్, గైడ్ సర్వీస్ లు కూడా అందులో ఉన్నాయన్నారు.సందర్శించే స్థలాలుబీ మహాకాలేశ్వరం/ ఓంకారేశ్వరం / త్రయంబకేశ్వరం / భీమశంకర్ / గ్రిష్ణేశ్వర్ / ఎల్లోరా / ఎంహెచ్ఓడబ్ల్యూ / నాగ్ పూర్ఒక్కరికి టిక్కెట్ ధర రూ.14,700/- భారత్ గౌరవ్ టూరిస్ట్ రైలు ప్యాకేజీల గురించి మరింత సమాచారం కోసం, www.irctc-tourism.com దర్శించవచ్చు. లేదా 040-27702407, 9701360701, 9281495845, 9281495843, 9281030750, 9281030740 నంబర్లలో సంప్రదించాలని రైల్వేశాఖ అధికా రులు సూచించారు.

ఆస్తి పన్ను రాయితీపై అవగాహన కల్పించాలి

- జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశం



నవతెలంగాణ- వనపర్తి

2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆస్తి పన్ను చెల్లించే వారికి 5శాతం తగ్గింపుతో ప్రభుత్వం కల్పించిన రిబేట్ అవకాశం ప్రయోజనాల గురించి జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో మున్సిపల్ కమిషనర్లతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆస్తి పన్ను చెల్లించే వారికి 5శాతం తగ్గింపుతో ప్రభుత్వం కల్పించిన రిబేట్ అవకాశం గురించి జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ప్రజలు తమ ఆస్తి పన్ను ఇప్పుడే చెల్లించడం ద్వారా 5శాతం రిబేట్ పొందవచ్చు అనే విషయాన్ని వివిధ మాధ్యమాల ద్వారా అందరికీ తెలియజేయాలన్నారు. ఆయా మున్సిపాలిటీలలో ఫ్లెక్సీలు వేయించడంతోపాటు, పోస్టర్లు రూపొందించి ఇంటింటికి వార్డు ఆఫీసర్ల ద్వారా చేరవేయాలని సూచించారు. వార్డ్ ఆఫీసర్లందరికీ వారి పరిధిలోకి వచ్చే ప్రాపర్టీలను నిర్ధారించి సంబంధిత జాబితాను వారికి అందజేయాలన్నారు. సంబంధిత మున్సిపాలిటీలలో అత్యధిక ఆస్తిపన్ను కట్టే వారి వివరాల జాబితాను రూపొందించి వార్డ్ ఆఫీసర్లకు ఇవ్వాలని సూచించారు. అదేవిధంగా ఇంటి నెంబర్ల వారీగా కూడా ఇంకో జాబితా రూపొందించి వార్డు ఆఫీసర్లకి ఇచ్చి ఆస్తి పన్ను సేకరణకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పుడే ఆస్తి పన్ను చెల్లించడం ద్వారా ప్రజలకు కలిగే లాభం గురించి నోటీసు, వాట్సాప్, బల్క్ మెసేజ్ ల ద్వారా అవగాహన కల్పించాలన్నారు. ఈ నెల 30 వరకు ఎర్లీ బర్డ్‌లో ఆస్తి పన్ను చెల్లింపునకు అవకాశముంటుందని తెలియజేయాలన్నారు. అదేవిధంగా వార్డ్ ఆఫీసర్లకి ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ చేయించడం



గురించి శిక్షణ ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. ఏప్రిల్ 30 నాటికి నిర్దేశించిన లక్ష్యాలను చేరుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆస్తి పన్ను తో పాటు, నల్ల పన్నులు మీద కూడా దృష్టి సారించాలని తెలియజేశారు. ఈ సమావేశంలో వనపర్తి మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఆత్మకూరు, పెబ్బేరు, కొత్తకోట, అమరచింత మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్యోద్యమ ధ్రువతార విమల రణదివే:సీఐటీయూ

నవతెలంగాణ- జోగులాంబ గద్వాల



దేశ స్వాతంత్ర్యోద్యమంలో వీరోచిత పోరాటం చేసిన ధ్రువ తార విమల రణదివే అని ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పద్మ సునీత అన్నారు గురువారం జిల్లా కేంద్రంలోని స్థానిక కృష్ణ వేణి చౌరస్తాలో ప్రముఖ స్వాతంత్ర సమర యోధురాలు సీఐటీయూ మాజీ అఖిల భారత కార్యదర్శి కామ్రేడ్ విమల రణదివే 110 వ జయంతి సందర్భంగా ఆమె చిత్ర పటానికి పుల మాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహారాష్ట్ర లోని మధ్య తరగతి కుటుంబంలో జన్మించిన విమల రణదివే చిన్నప్పటి నుండే అభ్యుదయ భావాలతో దేశ స్వాతంత్ర్యోద్యమం లో కీలక పాత్ర పోషించారని అన్నారు సహాయ నిరాకరణ క్విట్ ఇండియా ఉద్యమాలలో క్రియాశీలకంగా పాల్గొని మహిళా లోకానికి ఆదర్శంగా నిలిచారని అన్నారు జైళ్లలో మహిళలకు అందుతున్న సౌకర్యాలపై నిరాహార దీక్ష చేసి వారి హక్కులను కాపాడారని అన్నారు జైళ్ళలో ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నప్పట్టికి , అధికార యంత్రాంగం క్షమాభిక్ష కోరుకోమని చెప్పిన వినని ధీర వనిత విమల గారు అని కొనియాడారు అంగన్వాడి, టి తోటల సంఘం వంటి అనేక సీఐటీయూ అనుబంధ సంఘాల నిర్మాణంలో ముఖ్య పాత్ర పోషించారని అన్నారు 1987 లో సీఐటీయూ ప్రధాన కార్యదర్శి గా పని చేసి అన్ని కార్మిక సంఘాలను విధానాల ప్రాతిపదికగా ఐక్యంగా ఉంచి దేశంలో కార్మిక వర్గ ఉద్యమాలకు బలమైన పునాదులు వేశారని కొనియాడారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ జ్యోతి శ్వేత నాగ వేణి మహేశ్వరి సునీత హేమలత అనిత తదితరులు పాల్గొన్నారు.

పెంచిన వంటగ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి.

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎ. వెంకటస్వామి

నవతెలంగాణ- జోగులాంబ గద్వాల



కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలకు వ్యతిరేకంగా బుధవారం ఐజ మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ చౌరస్తా, వెంకటాపురం గ్రామంలో గ్యాస్ సిలిండర్ లతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ మార్కెట్ లో ముడి చమురు ధరలు 2024 నుంచి తగ్గాయని ఇటీవలి కాలంలో అవి మరింత తగ్గాయని కానీ కేంద్ర ప్రభుత్వం ఒకేసారి సిలిండర్ పై 50 రూపాయలను పెంచుతూ ఉత్తర్వులు జారీ చేయడం దేనికి సంకేతమని ప్రశ్నించారు. ప్రభుత్వ నిర్ణయం వల్ల సబ్సిడీ సబ్సిడీయేతర వినియోగదారులపై తీవ్ర ప్రభావం పడనున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగే గ్యాస్ ధరల ప్రభావం మిగతా నిత్యవసర వస్తు ధరల పై కూడా పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక సంక్షోభ భయంతో ప్రజలు అల్లాడుతుంటే ఉపాధి పెంచి ధరలను తగ్గించాల్సింది పోయి,కేంద్రం గ్యాస్ ధరలను పెంచి ప్రజలపై భారాలను వేస్తున్నదని విమర్శించారు ఇప్పటికే ప్రజలకు ఉపాధి లేక ఆదాయం లేక నిత్యవసర వస్తువుల ధరల పెరుగుదలతో ఇబ్బందులు పడుతు వారి కొనుగోలు శక్తి క్షీణించిందని ధరలు పెంచుకుంటూ పోతే వారు జీవనం ఎలా సాధ్యమని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం పెట్టుబడుదారులకు లక్షల కోట్లు రుణాలు రాయితీలుగా ఇచ్చి ఆ భారాన్ని పేద ప్రజలపై మోపుతున్నదని విమర్శించారు. పెరిగిన గ్యాస్ ధరల వల్ల మహిళలపై తీవ్ర ప్రభావం పడుతుందని నారి శక్తి గురించి బీరాలు పలికే కేంద్ర పెద్దలు మహిళల గోడు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. జోగులాంబ గద్వాల జిల్లాలో ప్రస్తుతం సిలిండర్ ధర రూ.875 గా ఉందని రోజుకు సుమారు 1038 సిలిండర్ లను గృహ వినియోగదారులు వినియోగిస్తున్నారని దీనివల్ల నెలకు జిల్లా ప్రజలపై అదనంగా రూ.1557000 భారం పడుతుందని కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా జిల్లా ప్రజలు కూడా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) ఐజ మండల కార్యదర్శి ఈశ్వర్, శాఖ కార్యదర్శి ఏకే. వీరేష్, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి సంకపురం మల్లేష్, బహుజన రాజ్యసమితి నాయకులు వినోద్ కుమార్, సీపీఐ(ఎం) సిఐటియు నాయకులు శ్రీనివాసులు, భీమన్న, నాగరాజు వెంకటపురం గ్రామ శాఖ కార్యదర్శి బాబు సభ్యులు పెద్దమౌలాలి, లక్ష్మన్న, సుధాకర్, శాంతిరాజు, చిన్న మౌలాలి, పెద్దయ్య, పురుషోత్తం, దేవకుమార్, బొజ్జన్న, దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

గ్రామస్తులందరూ సోదర భావంతో మెలగాలి : ఎస్పీ

నవతెలంగాణ - మదనాపురం

వనపర్తి జిల్లాలో నేరరహిత గ్రామం ఉన్నందుకు ఆ గ్రామ ప్రజలను జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ గ్రామస్తులను ప్రత్యేకంగా అభినందించారు.మదనపూర్ మండలం రామన్ పాడు గ్రామంలో సైబర్ నేరాలపైన, అన్ లైన్ బెట్టింగ్, గంజాయి, డ్రగ్స్ మత్తుమందులపై, రోడ్డు ప్రమాదాలపై జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఆత్మకూరు సిఐ, ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ముఖ్య అతిథిగా పాల్గొని గ్రామస్తులకు పలు సూచనలు చేశారు. ప్రజల రక్షణ,భద్రత కోసం పోలీసు వ్యవస్థ ఉందన్నారు.గ్రామంలో ప్రశాంత వాతావరణం, శాంతిభద్రతలు అదుపులో ఉంటే గ్రామాలు అభివృద్ధి పథంలో నడుస్తాయన్నారు. గ్రామంలో వర్గాలుగా ఏర్పడి ఎప్పుడు గొడవలు పడుతూ ఉంటే గ్రామం అభివృద్ధి చెందదని గుర్తు చేశారు.మన గ్రామాల వాతావరణం వల్ల మన పిల్లల, యువత భవిష్యత్తును ప్రభావితం చేస్తుందన్నారు.సమస్యాత్మక గ్రామంగా పోలీసు రికార్డ్ లలో



ఒకసారి నమోదైతే పేరు ఎప్పటికీ అలాగే నిలిచి పోతుందని తెలిపారు. పెద్దలను చూసి యువత అదే మార్గంలో నడుస్తుందని,సమస్యలు సృష్టిస్తారు పిల్లలను వేదిస్తే షీ టీం నెంబరు 6303923211 కి ఫిర్యాదు చేయవచ్చు కేసులు నమోదు చేసి శిక్షలు పడేలా దర్యాప్తు చేస్తమన్నారు. కార్యక్రమంలో ఆత్మకూర్ సీఐ శివకుమార్, స్పెషల్ బ్రాంచ్ సిఐ నరేష్, మధనాపూర్ ఎస్సై శేఖర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది, గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.